తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## బాలుడిపై దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

### పరిస్థితి విషమం



బైరెడ్డిపల్లి జూలై 5 ప్రభాతవార్త

బైరెడ్డిపల్లి మండలం దేవదొడ్డి గ్రామ బస్టాప్ నందు కర్ణాటక రాష్ట్రం గుంకల్ గ్రామానికి చెందిన సి గాయత్రి అతని కుమారుడు శివప్రసాద్ రెడ్డి(13) బస్సు ఎక్కడానికి బస్టాప్ లో నిలబడి ఉండగా కుప్పం నుండి వస్తున్న ఆర్టిసి బస్సు , దేవ దొడ్డి బస్సు స్టాప్ లో ఆగి ప్రయాణికులు ఎక్కక ముందే వెళ్లిపోతూ కే శివప్రసాద్ రెడ్డి(13)పై నుండి వెళ్ళిపోయింది. క్షేత్రగాత్రుని 108 సిబ్బంది పావని ఎండి గౌసుల సహకారంతో వీ కోట ప్రభుత్వాసుపత్రికి తరలించి, ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కొరకు కోలార్ జాలప్ప ఆసుపత్రికి తరలించడం జరిగినది . బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ కండక్టర్ నిర్లక్ష్యం వలననే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలియజేస్తున్నారు ఆర్టీసీ డ్రైవర్ బాలాజీని బైరెడ్డిపల్లి పోలీసు వారు అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రూ.10వేల కోట్లతో కుప్పానికి

# పలు ప్రాజెక్టులు

**- సిఎం చంద్రబాబునాయుడు**

**పౌల్ట్రీ..డెయిరీ..ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ముందంజ !!**



శాంతిపురం, జూలై 5 ప్రభాతవార్త

కుప్పానికి పదివేల కోట్ల రూపాయల పెట్టుబడులతో పలు ప్రాజెక్టులు వస్తున్నాయని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఆదివారం కడపల్లి వద్ద రైతులతో సిఎం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎం మాట్లాడుతూ ఇప్పటికే ఏబిస్, మదర్ డెయిరీ, ఐటిసి లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు కుప్పం వచ్చాయన్నారు. పౌల్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్, డెయిరీ రంగాల్లో పెట్టుబడులు వస్తున్నాయన్నారు. కుప్పం ప్రాంతంలో వెయ్యి ఎకరాల్లో పదివేల టన్నుల టమోటా పండించి ఎగుమతి చేసేలా ఐటిసి సంస్థతో కడ ఒప్పందం చేసుకుందన్నారు. అలాగే ఆధునాతన వ్యవసాయ విధానాలు అనుసరించేలా విశాలాక్షి ఇన్నోవేషన్స్ సస్టెయినబుల్ వాల్యూచైన్ సంస్థ కడతో ఒప్పందం చేసుకుందన్నారు. ఐటిసి ద్వారా బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాలకు పళ్లు, కూరగాయల ఉత్పత్తులు మార్కెటింగ్ చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. రైతులు వ్యవసాయంలో ఆధునిక విధానాలు అనుసరించడంతో పాటు మెరుగైన మార్కెటింగ్‌ను అందిపుచ్చుకోవాలన్నారు. ఆధునిక పద్ధతులతో అధిక ఆదాయం, మెరుగైన దిగుబడులు సాధ్యమవుతాయన్నారు. ఉద్యానవన ఉత్పత్తుల సాగులో రాయలసీమ దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో రాయలసీమలో లక్ష కోట్ల మేర వ్యయంతో ప్రాజెక్టులు వస్తాయన్నారు. రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, మౌలిక వసతులు కల్పించేలా ప్రభుత్వం, ప్రైవేట్ రంగంలో పెట్టుబడులు వస్తాయన్నారు. అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న పళ్లు, ఉద్యాన పంట ఉత్పత్తులసాగుకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. కుప్పం చిగురుగుంట బంగాను గనుల్లో బంగారం వెలికి తీసేలా చర్యలు తీసుకుంటామని సిఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్ రావు, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు,డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# 2029లో మళ్లీ అధికారం మనదే

**- సిఎం చంద్రబాబు నాయుడు**

**చెడ్డపేరు తెచ్చుకునేలా నేతలు వ్యవహరించొద్దు !! - పనితీరు ఆధారంగానే పదవులు.. మొహమాటాల్లేవ్ !!**

**పార్టీ కోసం కష్టించిన వారిని విస్మరించం .. కార్యకర్తల ఆమోదంతోనే పదవులు !!**

**స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలవాల్సిందే.. - తెదేపా శ్రేణుల సమావేశంలో సిఎం హితవు !!**



శాంతిపురం, జూలై 5 ప్రభాతవార్త

2029 ఎన్నికల్లో మరలా అధికారంలో వచ్చి తీరుతామని నేతలు, కార్యకర్తలు గతంలో కంటే మెజార్టీలు పెరిగేందుకు కృషి చేయాలని సిఎం, తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆదేశించారు. ఆదివారం కడపల్లి సమీపంలో కుప్పం నియోజకవర్గస్థాయి పార్టీ విస్తృత సమీక్షా సమావేశాన్ని సిఎం చంద్రబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఓ పక్క దిశానిర్దేశం చేస్తూనే మరో పక్క తన విధి విధానాలు ఎలా ఉంటాయో స్పష్టం చేశారు. పార్టీలో పనితీరు ఆధారంగానే నాయకులకు పదవులు లభిస్తాయన్నారు. ఇందులో ఎలాంటి మొహమాటాలు లేవని పదవులు కూడా కార్యకర్తల ఆమోదంతోనే ఇస్తామని కుండబద్ధలు కొట్టారు.చెడ్డపేరు తెచ్చుకునేలా పార్టీ నేతలు, కార్యకర్తలు వ్యవహరించరాదని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోను విస్మరించేది లేదని పేర్కొన్నారు. పార్టీలో ద్వితీయ శ్రేణి నాయకులు కూడా కార్యకర్తలను గౌరవించాల్సి ఉందేనన్నారు. కార్యకర్తల ఆర్థిక సాధికారత కోసం పార్టీ పరంగా కృషి చేస్తున్నామన్నారు. ఇంటికో పారిశ్రామిక వేత్త విధానాన్ని అమలు చేస్తున్నామని ఇందుకు ప్రజలతో పాటు కార్యకర్తలు కూడా అందిపుచ్చుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో రాబోతున్నాయన్నారు. అన్ని స్థానాల్లో గెలవాల్సి ఉందేనని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు సహా స్థానిక సంస్థలను కూటమి గెలవబోతోందన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమంను సక్రమంగా పార్టీ సూచనలకు అనుగుణంగా బిఎల్ఎలు చేపట్టాలన్నారు. అందరి ఆమోదంతో త్వరలో కుప్పంలో పార్టీ సమన్వయ కమిటీని వేస్తామని సిఎం ప్రకటించారు.

ప్రజలతో అనుసంధానం కావాలి : పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజలతో అనుసంధానమై ప్రభుత్వ పథకాల అమలు పరిశీలించాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు.సమస్యల పరిష్కారంలో పోలీసు యంత్రాంగం, అధికారులతో పార్టీ యంత్రాంగం సమన్వయం చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు ప్రభుత్వ, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. పేదల పక్షాన నిలిచే నేతలు, కార్యకర్తలకు అధికారులు, పోలీసులు కూడా సహకరించాలన్నారు. పథకాల అమలులో ఏదేని ఇబ్బందులు, జాప్యం ఉంటే వాటిని కార్యకర్తలు సరి చేయాలన్నారు. గొడ్డలి పార్టీ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. 2019-24 రాష్ట్రానికి ఓ పీడ కల అని సిఎం పేర్కొన్నారు. కుప్పంలో ప్రశాంతత చెడగొట్టాలని నాటి పాలకులు ప్రయత్నించారన్నారు. కుప్పంలో ఎవరైనా రౌడీయిజం చేయాల ంటే కుదరదన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు, పార్టీ ద్వారా రాజకీయాలు చేస్తామని సిఎం పేర్కొన్నారు. సమావేశంలో ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, టిడిపి జిల్లా అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నాగభూషణంరెడ్డి, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రెస్కోఛైర్మన్ ప్రతాప్, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కడ సభ్యుడు రాజ్‌కుమార్,మున్సిపల్ మాజీ ఛైర్మన్ డాక్టర్ సుధీర్, టిడిపి మండల అధ్యక్షులు ఉదయ్‌కుమార్, రాజగోపాల్, సుబ్బు, వెంకటరమణ, కాణిపాకం వెంకటేష్, కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథ్‌నాయుడు, నేతలు జనార్ధనరెడ్డి, ఎల్.జయరాంరెడ్డి, మణి, బసవరాజు, గిరిధర్, మాజీ సర్పంచ్ చంద్ర, రాజు, ఉయ్యాల జయరాంరెడ్డి, బాలు, ఉమాపతి, వేదశ్రీ, చంద్రకళ, సుగుణమ్మ, అనసూయ, నాలుగు మండలాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూమండలపురంలో విషాదం

### ఇద్దరు పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్యాయత్నం

### చిన్నారులు మృతి..తల్లి పరిస్థితి విషమం



రామకుప్పం, జూలై 5 ప్రభాతవార్త

వివాహేతర సంబంధాన్ని విడనాడాలని ప్రాధేయపడ్డ భార్యను ఆ భర్త హింసించసాగాడు. అది భరించలేక ఆ తల్లి తీవ్ర నిర్ణయం తీసుకుంది. తాను చనిపోతే తన పిల్లలు నిరాదరణకు గురవుతారని భావించింది. దీంతో ఇద్దరు పిల్లలకు కూల్ డ్రింక్ లో విషం కలిపి తాగించింది. తానూ తాగింది. చిన్నార లిద్దరూ ఒక రోజులోనే మృతి చెందారు. ఆ తల్లి ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతోంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. రామకుప్పం మం డలం భూమండల పురంలో చోటుచేసుకున్న ఈ విషా ధ సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. భూమం డలపురంకు చెందిన సుబ్రహ్మణ్యంకు అదే గ్రామంకు చెందిన దివ్యతో పదేళ్ళ క్రితం పెళ్ళయింది. వారు అన్యోన్యంగా కాపురం చేశారు. వారికి హర్షిత్ (4), గీత(7) అనే పిల్లలు కలిగారు. గత రెండేళ్లుగా సుబ్ర హ్మణ్యం ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. కొద్ది రోజుల పాటూ ఇంటికి రాకుండా, కుటుంబ ఆలనాపాలన గాలికొదిలేశాడు. ఇంటికి వచ్చినపుడు వివాహేతర సంబంధం మానుకోవాలని దివ్య సుబ్రహ్మణ్యంను కోరేది. దివ్య ప్రశ్నించిన ప్రతిసారి ఆమెపై గొడవలు పడి హింసించేవాడు. తాను బతికుండగానే కుటుంబాన్ని పట్టించుకోకుండా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న సుబ్రహ్మణ్యం తాను చనిపోతే పిల్లల ఆలనాపాలనా చూడదని భావించింది. తీవ్ర మనస్థాపంతో కఠిన నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లలకు కూల్ డ్రింక్ లో విషం కలిపి తాగించింది. అభంశుభం తెలియని ఆ చిన్నారులు విషం కలిపిన కూల్ డ్రింక్ తాగి అపస్మారక స్థితికి చేరుకున్నారు. దివ్య కూడా కూల్ డ్రింక్ లో విషం కలుపుకోని ఆత్మహత్య యత్నంకు పాల్పడింది. అదే గ్రామంలో ఉన్న దివ్య బంధువులు ఆమెతో పాటూ పిల్లల్ని వైద్యం కోసం తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరిలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ హర్షిత్ శుక్రవారం మృతి చెందాడు. గీత శనివారం మృతి చెందింది. బంధువులు మృత దేహాలను కుప్పం ప్రభుత్వ ఆస్పత్రికి తర లించారు. ఆదివారం దివ్య తల్లి ఈ విషయమై పోలీసులకు సుశీల పిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# రైతన్నకు ఇటు ప్రభుత్వం.. అటు ప్రకృతి చుక్కలు

**- వేరుసెనగ విత్తనం విత్తడానికి సమయం సమీపిస్తున్నా కన్పించని వర్షపు జాడ**

**- జిల్లాకు రాని సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు**



చిత్తూరు, జులై 5 ప్రభాతవార్త:

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై వేరుసెనగ విత్తనాలు విత్తడానికి సమయం సమీపిస్తున్నప్పటికీ ఇటు ప్రకృతి, అటు ప్రభుత్వం అన్నదాతపై పగ పట్టాయి. ఓ వైపు సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు చేతికి అందకపోవడం, మరోవైపు భారీ వర్షాలు నమోదు కాకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. జిల్లాలో మే నెల మధ్య నుండి అడపా దడపా వర్షాలు కురుస్తుంటే మే నెలాఖరు, జూన్ మొదటి వారం నాటికి రైతులందరు ఖరీఫ్ సీజన్‌లో మెట్ట ప్రాంతాల్లో వేరుసెనగ విత్తడానికి తమ పొలాలను దుక్కి సిద్ధం చేసుకుంటారు. ప్రభుత్వం సైతం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రతి ఏడాది మే నెలాఖరు లేదా జూన్ మొదటి వారంలో సబ్సిడీ వేరుసెనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేస్తోంది. మే, జూన్ నెలల్లో కురిసే వర్షాలతో పాటు ప్రభుత్వం పంపిణీ చేసిన సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు తమ వద్ద వుండటంతో జూన్ నెల ప్రారంభంతోనే జిల్లా రైతాంగం వేరుసెనగ విత్తనాలు విత్తడంలో బిజీ అవుతుంది. అయితే ఈ సీజన్‌లో జులై నెల ప్రారంభమైనప్పటికీ ఓ వైపు జిల్లాలో ఎక్కడ భారీ వర్షాలు నమోదు కాకపోవడం, అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలకు భూమిని దుక్కి విత్తనాలు విత్తడానికి సిద్ధం చేసినప్పటికీ ప్రభుత్వం పంపిణీ చేసే సబ్సిడీ వేరుసెనగ విత్తనాల జాడ జిల్లాలో ఇప్పటి వరకు కన్పించకపోవడంతో రైతు పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. సాధారణంగా మే నెలాఖరు నుండి ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు పంపిణీ చేస్తోంది. ఈ ఖరీఫ్ సీజన్‌లో సైతం మే నెలాఖరు నుండి వేరుసెనగ విత్తనాలు సరఫరా చేస్తామని వ్యవసాయ ప్రకటించడం, జిల్లాకు ఈ సీజన్‌కు 27,225 క్వింటాళ్ళ వేరుసెనగ విత్తనాలు కేటాయించడంతో రైతులు విత్తనాల కోసం ఎదురు చూడటం ప్రారంభించారు. అయితే జూన్ నెల పూర్తిగా ముగిసి, జులై నెల ప్రారంభమైనప్పటికీ వ్యవసాయ శాఖ వేరుసెనగ విత్తనాలను జిల్లాకు తెప్పించలేకపోయింది. జిల్లాలో మే, జూన్ నెలలో కురిసిన అడపా దడప వర్షాలతో కొంత మంది రైతులు తమ పొలాలకు దుక్కి పంట విత్తడానికి సిద్ధం చేసినప్పటికీ వారి చేతిలో విత్తనాలు లేకపోవడంతో పంట సాగు చేపట్టలేక అల్లాడుతున్నారు. జిల్లా రైతాంగం ఖరీఫ్ సీజన్‌లో వర్షాధార పంటగా వేరుసెనగ పంటను 54 వేల ఎకరాల సాధారణ విస్తీర్ణంలో సాగు చేస్తారు. ఖరీఫ్ సీజన్ వేరుసెనగ పంటను రైతు సాగు చేయాలంటే మే నెలాఖరు, జూన్ నెల ప్రారంభంలో ఓ మోస్తరు వర్షాలు కురవడంతో పాటు ప్రభుత్వం మే నెలాఖరు లేదా జూన్ నెల ప్రారంభంలో సబ్సిడీ వేరుసెనగ విత్తనాలను రైతుకు పంపిణీ చేయాలి. ఈ ఏడాది జులై నెల ప్రారంభమైనప్పటికీ రైతుకు ఇటు ప్రకృతి కరుణించకపోవడంతో వర్షాలు నమోదు కాకపోగా, మరోవైపు ప్రభుత్వం సైతం విత్తనాలు విత్తే సీజన్ ముగుస్తున్నప్పటికీ వేరుసెనగ విత్తనాలు పంపిణీ చేపట్టలేదు. మే, జూన్ నెలలో అడపా దడపా కురిసిన వర్షాలకు కొంతమంది రైతులు వేరుసెనగ విత్తనడానికి పొలాలను దుక్కి సిద్ధం చేసుకున్నప్పటికీ వారి వద్ద విత్తనం లేకపోవడంతో వారిలో ఆందోళన నెలకొంది. జిల్లాకు 27,225 వేల క్వింటాళ్ళ విత్తనాలను కేటాయించిప్పటికీ జిల్లాకు ఇప్పటి వరకు కేవలం వెయ్యి కింటాళ్ళ విత్తనాలు మాత్రమే వచ్చి చేరాయి. కుప్పం, పలమనేరు డివిజన్ల పరిధిలోని కొద్ది మంది రైతులకు ఈ సబ్సిడీ వేరుసెనగ విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారులు తూతూ మంత్రంగా పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారు. జిల్లాలోని రైతులు మాత్రం సబ్సిడీ వేరుసెనగ విత్తనాల కోసం ఇప్పటికీ ఎదురు చూపులు చూస్తునే వున్నారు. ఒకవేళ ఇప్పట్లో వర్షాలు నమోదు కాకపోయి వేరుసెనగ విత్తకపోతే రబీ సీజన్‌లోనైనా వేరుసెనగ విత్తుకోవడం కోసం విత్తనాలు అందుబాటులో వుంటాయని రైతులు ఆశిస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం సీజన్ ముగిసిందని చెప్పి అరా కొరా సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేసి చేతులు దులుపుకోవడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

**మీరైనా చెప్పండి సిఎం గారు...!**

ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో వేరుసెనగ సాగు చేయడానికి 27,225 వేల క్వింటాళ్ళ వేరుసెనగ కేటాయించడం జరిగింది. ఈ విత్తనాలు జిల్లాకు కడప, అనంతపురం జిల్లాల నుండి రావాల్సి వుంది. జూన్ మొదటి వారంలో జిల్లాకు వెయ్యి క్వింటాళ్ళ మేరకు సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు మాత్రం సరఫరా అయ్యాయి. దశల వారీగా మిగిలిన వేరుసెనగ విత్తనాలు జిల్లా వ్యాప్తంగా సరఫరా కావాల్సి వుంది. అయితే ఈ విత్తనాలు ఇప్పటి వరకు ఎందుకు సరఫరా కాలేదనే విషయంలో జిల్లా పర్యటనలో వున్న సిఎం నారా చంద్రబాబునాయుడు దృష్టి పెట్టి ఖరీఫ్ వేరుసెనగ రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# ఇటు ప్రక్షాళనలు, పరిశుభ్రతలు : అటు ఇసుక తోడేళ్ళు,రబ్బిష్ మయం

**ప్రచారాలకే పరిమితమౌతున్న ప్రక్షాళనలు .. నేడు దేవస్థానం సారధ్యంలో పరిశుభ్రత**





శ్రీకాళహస్తి,జూలై 5 ప్రభాతవార్త

పవిత్ర జీవనదికి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ అనుచరులు ఇసుకను తవ్వేస్తున్నారు. జేబులు నింపుకుంటున్నారు.గత పాలకులు ఎవరో చేసిన పరిశుభ్రతను తన ఖాతాలో వేసుకొగా ఇటీవల అధికార పార్టీ నాయకులు శివరాత్రి ముందు పరిశుభ్రత మంత్రాన్ని పఠించారు. అయితే ఎవరు చేసినా ప్రచారానికి పరిమితమౌతుంది తప్ప నదికి మేలుజరగటం లేదు.నదిని చంద్రగిరి నుంచి నాయుడుపేట వరకు ఇసుక దోచేస్తున్నారు.శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో శ్మశానాలను వదలటం లేదు. శవాలను పక్కన పెట్టి ఇసుకను దోచేస్తున్నారు. ఆలయానికి సమీపంలో సాక్షాత్తు దేవస్థానమే పార్కింగ్ నెపంతో పవిత్ర జీవనదిని డస్ట్‌బిన్‌గా మార్చి ఎక్కడ భవనాలు కూల్చినా రబ్బిష్ తోలుతున్నారు. అడుగడుగునా పవిత్రమైన జీవనదిని అపవిత్రం చేస్తూ ప్రక్షాళనలు, పరిశుభ్రత, ఆధునీకరణ,సుందరికరణ రక రకాల పేరుతో ప్రచారానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. చంద్రగిరి కొండ కోనల్లో జన్మించే స్వర్ణముఖి నది రికార్డుల ప్రకారం 138 నుంచి 142 కిలో మీటర్ల వరకు ఉంది. ఈనది నాయుడుపేట సమీపంలో బంగాళాఖాతంలో కలుస్తుంది. తిరుపతి జిల్లాలో 83 కిలో మీటర్ల ప్రవహిస్తుంది. ఈ నది వెడల్పు గమనిస్తే ఒక్కొక్క చోట 50 మీటర్లు మరికొన్ని చోట 229 మీటర్లు గా చెబుతున్నారు. అయితే నేడు నది పరిస్థితి ఏమిటి? చంద్రగిరి నుంచి నాయుడుపేట వరకు జీవనది స్వర్ణముఖి ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి 'కామధేనుగా' మారింది. దొచినోళ్ళకు దోచినంత అన్నట్లు మారింది. ఒక నాడు నది బంగారు చాయతో కళ కళలాడుతుండగా నేడు ఇసుకాసురుల పుణ్యమా అని రాళ్ళు రప్పలు దర్శనమిస్తున్నాయి. శ్రీకాళహస్తిలో రాజగోపురం నిర్మాణం జరిగినపుడు (1516) కూలీలు గోపురంపనులు చేసి స్వర్ణముఖి నదిలో మునిగితే వారుకష్టపడ్డ పనికి ఫలితంగా అంత బంగారం లభించేదని చెబుతారు. అలాంటి నదిరూపురేఖలునేడు మారి పోయాయి.

**శ్రీకాళహస్తి వద్ద ప్రాభవం కొల్పోతున్న స్వర్ణముఖి:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి దక్షిణ కైలాసం అనే పేరు ఎందుకు వచ్చిందంటే ఆలయానికి పడమరగా ఉన్న నది ఉత్తరవాహినిగా ప్రవహిస్తుంది కాబట్టి దక్షిణ కైలాసంగా పేరు వచ్చింది. ఒక నాడు రోడ్డుకు పది అడుగుల దూరంలో ఉన్న నది నేడు 30 నుంచి 40అడుగుల లోతుకు చేరుకుంది. ఒక నాడు బంగారు చామన చాయతో ఉన్న నది నేడు మురికి నీటికి నిలయంగా మారింది. ఇసుక మాయమై రబ్బిష్ దర్శన మిస్తుంది. దేవస్థానం తమ స్వార్థం కోసం పార్కింగ్ అంటూ దేవాలయం సమీపంలో ఊర్లోని రబ్బిష్‌ను ఇక్కడ తోలి అసహ్యంగా మార్చారు. 2018లో మురికి నీటిని శుద్ధి చేసే ప్రాజెక్టుకు అప్పటి శాసనసభ్యుడు మంత్రలను రప్పించి శంకుస్థాపన చేసారు. మళ్ళీ కూటమి అధికారంలోకి వచ్చి ఒరెండేళ్ళు గడచినా ఆ పార్టీ వారసుడే అధికారంలో ఉన్నా ప్రాజెక్టు కించిత్‌అయినా కదల్లేదు.ఇక ఈ ప్రాంతాల్లోనిహోటళ్ళు, లాడ్జిల మురుగునీటితో దుర్గంధంగా మారింది. కొంత కాలం ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణపూజలకు ఉపయోగించే వ్యర్థాలతో నింపారు.నదిలోని శ్మశానాలను వదలి పెట్టడం లేదు. శవాలు వచ్చినా తొలగించి ఇసుకను తోడేస్తున్నారు. విమర్శలు వచ్చినపుడు 'ప్రక్షాళన అంటారు.సుందరీకరణ అంటారు.కానీ ఆచరణలో ఏదీ అమలుజరగటం లేదు.ప్రస్తుతం దేవస్థానం ప్రక్షాళన అంటున్నారు. మరి వారేం చేస్తారో వేచి చూడాలి.

## ఆధిపత్యపోరులో

# సీనియర్లకు పదవులు హుష్!

**-బలమైన ఓటుబ్యాంక్ , ఆర్థికబలం ఉన్నా నిరాశే**



ప్రభాతవార్త-తిరుపతి:

రాష్ట్రంలోనే ఎంతో కీలకమైన ప్రాధాన్యత ఉన్న తిరుపతి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సీనియర్‌నేతల్లో ఆధిపత్య పోరుతో పదవులకు దూరమవుతున్న పరిస్థితి నెలకొంది. ప్రజల్లోనే ఉండాలని,ప్రజలకు అండగా నిలబడాలని, కష్టపడి పనిచేసే వారికి తగిన సమయంలో పదవులు ఇస్తానని పదేపదే అధినేత సిఎం చంద్రబాబునాయుడు హితవు చేసినా తిరుపతి నేతలకు ఇవీ చెవికెక్కడంలేదు. ఇప్పుడు తాజాగా తిరుపతి నియోకవర్గ ఇన్‌ఛార్జి పదవిని యువనేత జెబి శ్రీనివాస్‌కు కట్టబెట్టడమే దీనికి నిదర్శనం, ఈ నేపథ్యంలో ముప్పై,నలభై సంవత్సరాలుగా పార్టీ జెండా మోసి పార్టీని వీడని నాయకులు ఇప్పుడు కింకర్తవ్యం ఏమిటనే ఆలోచనలో పడ్డారు. పార్టీలో కొందరు నేతల వ్యవహార శైలితో ప్రజాబలం ఉన్న కీలక నేతలు కూడా నలిగిపోతుండటం కలవరపరుస్తోంది. కొందరు నేతలు పార్టీయే ప్రాణంగా భావించి కార్యక్రమాలకు చేయూతనిస్తున్నా పార్టీలో కొందరు నేతలతో ఇమడలేక తగిన గుర్తింపులేక కరింపాకులా మారామనే ఆవేదన అసహనం వ్యక్తం చేస్తున్నారు.1999 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయఢంకా మ్రోగించి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అప్పట్లో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు పార్టీలో కార్యకర్తలకు కూడా సముచితప్రాధాన్యతనిచ్చి ప్రజల సమస్యలు పరిష్కరించేవారు. ఆ తరువాత 2004 ఎన్నికల్లో టిడిపి ఓటమిచవి చూసింది. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వంతో టిడిపి నేతలు,కార్యకర్తలు భయంతో పార్టీలో కొనసాగి ప్రాణాలుకు త్యజించి పార్టీయే ప్రాణసమానంగా పనిచేశారు. వరుసగా 2009 ఎన్నికల్లోనూ టిడిపి అధికారం చేజిక్కించుకోలేకపోయింది. ఆ పదిసంవత్సరాలు రాష్ట్రంలోనేగాక ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైద్యవృత్తిలో పేరున్న పలువురు వైద్యులు టిడిపిపార్టీ కండువాలు కప్పుకుని ప్రజాసేవకు వచ్చారు. వైద్యవృత్తిని వదలి వచ్చిన నాయకులకు పార్టీలో సముచిత గుర్తింపునిచ్చి పార్టీ పదవులను కట్టబెట్టారు. 2014 ఎన్నికల్లో తెలుగుదేశం అనూహ్యంగా విజయకేతనంతో రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసుకుంది. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్టీ కోసం పనిచేసిన నేతలకు తగిన గుర్తింపు నిచ్చినా , ఇతర పార్టీలనుంచి వచ్చిన వారికి ప్రాధాన్యతనిచ్చారనేది నాయకుల్లో నైరాశ్యం మిగిలింది. కొందరు సీనియర్లు పార్టీని ప్రాణంగా నమ్ముకున్న వారికి తగిన గుర్తింపు లేదనే ఆవేదనతో భవిష్యత్తులో తిరుపతిలో ఏం జరగనుందనేది మాత్రం వేచిచూడాల్సిందే.

6CTR 2:6CTR 2.qxd 7/5/2026 11:06 PM Page 1



# ఒక మండల ప్రజలకు మరో మండలంలో సచివాలయం!

- సర్టిఫికేట్ల కోసం ప్రజల కష్టాలు వర్ణనాతీతం
- సచివాలయ వ్యవస్థ ఏర్పాటైనప్పటి నుండి ఇదే పరిస్థితి

**పెనుమూరు, జులై 5 ప్రభాతవార్త:**

ఎక్కడైనా ఒక మండల పరిధిలో నివాసం వుంటున్న ప్రజలు ఆ మండలానికి చెందిన అధికారుల నుండి తమకు కావాల్సిన సర్టిఫికేట్లు, ఇతర పనులు చేయించుకుంటారు. అయితే పెనుమూరు మండలంలో దీనికి విరుద్ధంగా ఒక మండల పరిధిలో నివాసం వుంటున్న ప్రజలకు మరో మండల పరిధిలో ఏర్పాటు చేసిన సచివాలయంకు వెళ్ళి సర్టిఫికేట్లు తీసుకోవాల్సి వుండటంతో ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటైనప్పటికీ నుండి ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో ఇకనైనా తమ గ్రామంను ఎదో ఒక మండలంలో వుంచి అదే మండలంలోని సచివాలయంకు తమ గ్రామంను అప్పగించాలని అక్కడి ప్రజలు అభ్యర్థిస్తున్నారు. అయితే ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధులు ఈ గ్రామంలోని ప్రజల ఇబ్బందులను పట్టించుకోకపోవడంతో తమ కష్టాలను ఎవరు తీర్చుతారని అక్కడి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. పెనుమూరు మండల సరిహద్దులో దిగువ జట్టువారి ఒడ్డు గ్రామం వుంది. ఈ గ్రామం వాస్తవంగా వెదురుకుప్పం మండల పరిధిలో వుంటోంది. అయితే ఈ గ్రామం పెనుమూరు మండల పరిధిలోని కామచిన్నయ్యపల్లి గ్రామ సచివాలయం పరిధిలోకి వస్తోంది. మండలం ఒక చోట వుండటం, గ్రామ సచివాలయం మరో మండల పరిధిలో వుండటంతో ఆ గ్రామానికి చెందిన ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా వుంటున్నాయి. ఈ గ్రామంకు సంబంధించిన ప్రజలు రెవెన్యూ పరమైన సమస్యలు, పట్టాదారు పాసుపుస్తకాలు, తమ భూములు రీసర్వే చేయించుకోవాలని అనుకున్నా తప్పనిసరిగా వెదురుకుప్పంకు వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు రేషన్ కార్డులు, ఓటరు గుర్తింపు కార్డులు, సామాజిక భద్రతా పెన్షన్లు, వైద్య, గృహ, విద్యుత్ శాఖలకు సంబంధించిన పనుల కోసం పెనుమూరుకు వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ గ్రామంలోని ప్రజలు తమ పనులు చేసుకోవడానికి ఇటు పెనుమూరు అటు వెదురుకుప్పం మండల కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఎంతో వ్యయా ప్రయాసలతో రెండు మండల కేంద్రాలకు వెళ్తున్న ప్రజలకు అక్కడ తమ సమస్యలను పరిష్కరించే అధికారులు పలుమార్లు అందుబాటులో వుండకపోవడంతో ఒకే పని కోసం రెండు మండల కేంద్రాల చుట్టూ ప్రజలు పలుమార్లు తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో ఈ గ్రామంకు చెందిన ప్రజలిందరినీ ఒకే మండల పరిధిలోకి తీసుకువచ్చి ఆ గ్రామ ప్రజల కష్టాలను తీర్చాల్సిన బాధ్యత ఇటు ప్రజాప్రతినిధులు, అటు అధికారులపై వుంది. ఈ సమస్యను ఎప్పటి వరకు పరిష్కరిస్తారనే విషయంను వేచి చూడాల్సి వుంది.

## ఎస్ఐఆర్‌ను వేగవంతం చేయండి

వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి

**రైల్వేకోడూరు రూరల్, జులై 5 ప్రభాతవార్త**



ఎస్ఐఆర్ పై సమయం చాలా తక్కువగా ఉందని నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రైల్వేకోడూరు వైసీపీ సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు రామి రెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. ఆదివారం మండ లంలోని అన్ని పంచాయతీల్లోనూ సర్పం చులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయ కులు, క్రియాశీలక కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ 14వ తేదీ లోపు ఎస్ఐఆర్ కార్యక్రమం ముగుస్తుందని అయితే సంబంధిత పంచాయతీ వార్డు బూతు పరిధిలోని ప్రతి ఓటర్లు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఎక్కడైనా టెక్నికల్ సమస్య ఉన్నవారు తమకు తెలియజేస్తే దానిపై ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. ప్రతి ఓటు నమోదు అయ్యేవిధంగా కృషి చేస్తానని అందరికీ తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయకుండా బిఎల్ఓల ద్వారా కూర్చొని నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట శివ సాయి,సర్పంచులు హరికృష్ణ రెడ్డి, దార్ల చంద్రశేఖర్, ఆర్వి రమణ, ఆనాల చెంగల్ రెడ్డి, గోపి, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, శైలజ, రమణయ్య, ఎంపీటీసీలు మహేశ్వర్ రెడ్డి, రావుఫ్, ప్రతాప్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, ధనుంజయ నాయుడు, బై శంకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఆనంద్ యాదవ్, శ్రీనివాసుల రెడ్డి, అనంతరాజుపేట మైనార్టీ నాయకులు షేక్ షఫీ, బత్తలమని, రమణారెడ్డి, మనీ కోటి, శ్రీనాథ నాయుడు, కంభం శ్రీనివాసులురెడ్డి, శివకుమార్ రాజు, కొంచెం హరి, చంటి నాగరాజు, నరేంద్ర, పవన్ రెడ్డి, మహేష్,నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు టిడిపిలోకి చేరిక...

**ఓబులవారిపల్లి, 5 జూన్ ప్రభాతవార్త**



ఓబులవారిపల్లెకు కంచుకోటగా ఉన్న కొందరు వైసీపీ నాయకులు ఆదివారం కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జి మొక్క రూపానంద రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అధికంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ అంచలంచెలుగా అభివృద్ధి జరగడంతో టిడిపి పార్టీపై మక్కువ పెంచుకొని ఆ పార్టీకి ఆకర్షితులై టిడిపి పార్టీకి జై కొట్టినట్లు కార్యకర్తలు నాయకులు తెలిపారు. టిడిపిలో చేరిన వ్యక్తులు నూక పాపు గారి శ్రీనివాసులు రెడ్డి బాబుల్ రెడ్డి, విశ్వనాథరెడి, మురళి, మనోహర్‌రెడ్డి, కంచర్ల నారాయణరెడ్డి, కంచర్ల విశ్వనాథరెడ్డి, కంచర్ల శివారెడ్డి, పోలి రాజారెడ్డి, కంచర్ల నారాయణరెడ్డి, నందలూరు హరికృష్ణ రెడ్డి మరి కొంతమంది కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జి రూపానందరెడ్డి,ఆయన సతీమణి మొక్క వరలక్ష్మి, టిడిపి యువ నాయకులు బొక్క సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకొని పార్టీకి అండదండగా పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని. ఊపిరి ఉన్నంతవరకు రూపానంద రెడ్డి అడుగుజాడల్లో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబులి శ్రీధర్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, తల్లిని వెంకటరమణారెడ్డి, మున్నాటి వాసుదేవ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరాజు, లింగిరెడ్డిపల్లి శివారెడ్డి, ఓబిలి శ్రీనివాసరెడ్డి, మహిళా కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపు ఛలో విజయవాడ

**చిత్తూరుహెల్త్, జులై 5 ప్రభాతవార్త:**



మున్సిపలల్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం నిర్వహించనున్న ఛలో విజయవాడ కార్యక్రమంను విజయ వంతం చేయాలని జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు ఎస్.నాగరాజు పిలుపు నిచ్చారు. చిత్తూరు గాంధీ విగ్రహం ఆవరణలో ఆదివారం జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు నాగరాజు నాయకులతో కలిసి ఛలో విజయవాడ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ విభాగం పరిధిలోని ప్రజారోగ్యం, పారిశుధ్యం, ఇంజనీరింగ్ విభాగం, స్కూల్ స్వీపర్లు, పార్కు సిబ్బంది తదితర కార్మికుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఎఐటియుసి నాయకత్వంలో జూన్ 20వ తేదీ నుండి దశలవారీగా ఎఐటియుసి నాయకత్వంలో పోరాటం చేసినప్పటికీ కూటమి ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో మంగళవారం ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు ఎం.విజయ కుమార్, పి.రఘు, జయశంకర్, సుగుణ, వినాయక, సురేష్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

**చిత్తూరు, జులై 5 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ఈ సోమవారం రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో వుండటం, జిల్లా అధికారులు అందరు సిఎం పర్యటనలో పాల్గొని బిజీగా వుండటంతో ఈ వారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని ప్రజలు ఎవ్వరు సోమవారం సమస్యలపై అర్జీలు చేతపట్టుకుని చిత్తూరుకు రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేడు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రకటన

- డిసిసి అధ్యక్షులు రమేష్‌బాబు

**చిత్తూరు, జులై 5 ప్రభాతవార్త:**

చిత్తూరులోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు పార్టీ సంస్థాగత నిర్మాణంపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రమేష్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో నూతనంగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ కమిటీతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి కార్యదర్శి గణేష్‌యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలీలు హాజరు కానున్నారన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, చిత్తూరు నగర కాంగ్రెస్ నాయకులు, మండలాల పార్టీ అధ్యక్షులు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

## సిఎంను కలిసిన జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ జెసి నాయకులు

**చిత్తూరుహెల్త్, జులై 5 ప్రభాతవార్త:**



సిఎం నారా చంద్రబాబునాయుడును కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండల పరిధిలోని సిఎం నివాసంలో ఆదివారం జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయ జెఎసి ప్రతినిధి బృందం కలిసింది. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ జెఎసి ప్రతినిధులు సిఎం నారా చంద్రబాబునాయుడు దృష్టికి సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ రద్దు, పెండింగ్ డిఎల మంజూరు తదితర సమస్యలను తీసుకెళ్ళారు. సిఎం నారా చంద్రబాబు నాయు డును కలిసిన ఉద్యోగ, ఉపాధ్యాయ జెఎసి బృందంలో జెఎసి చైర్మన్ రాఘవులు, జెఎసి నాయకులు జివి రమణ, రమేష్‌బాబు, రెడ్డప్పనాయుడు, గంటామోహన్, మునెప్పమొదలి, శ్రీదేవి, రమేష్‌కుమార్‌రెడ్డి తదితరులు వున్నారు.

## పెద్దిరెడ్డి సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్న నాంపల్లె భానుప్రసాద్

**ఐరాల, జూలై 5 ప్రభాతవార్త:**



భారతీయ చైతన్య యువజన పార్టీ (బిసివై) పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త ఐరాల మండలం పొలకల పంచాయతీ అగ్రహారపల్లెకు చెందిన నాంపల్లె భానుప్రసాద్ ఆదివారం సుమారు 200 మంది తన అనుచరులతో కలసి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డిల సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. ఆయన 2024 నుండి బిసివై పూతలపట్టు సమన్వయకర్తగా పనిచేస్తున్నారు. ఈనేపథ్యంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డిల సమక్షంలో తన అనురులతో కలసి వైకాపాలో చేరారు. వారికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిధున్‌రెడ్డిలు వైకాపా పారీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో పూతలపట్టు వైకాపా కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్, సీనియర్ నాయకులు రెడ్డి ఈశ్వర్‌రెడ్డి, తలపుల బాబురెడ్డి,రాజారత్నంరెడ్డి, జయచంద్రారెడ్డి, వల్లివేడు పృద్వీరెడ్డి,గోవర్ధన్‌రెడ్డి,శ్రీరాంత్‌రెడ్డి,అమర్నాథరెడ్డి, ద్వారకనాథరెడ్డి, హరీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నేత చెంగాచారి ఇంటికెళ్లిన సిఎం చంద్రబాబు

**శాంతిపురం, జూలై 5ప్రభాతవార్త**



తెదేపా సీనియర్ నేత చెంగాచారి నివాసంకు ఆదివారం సిఎం చంద్రబాబునాయుడు వెళ్లి చెంగాచారి కుటుంబీకులతో ఆప్యాయంగా మాట్లాడారు. కడపల్లిలోని తన నివాసం నుంచి శాంతిపురం వెళ్లి తిరిగి వస్తుండగా శాంతిపురంలో చెంగాచారి కోరిక మేరకు సిఎం వారింటికి వెళ్లారు. కుటుంబ బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు తన నివాసం వద్ద ప్రజలనుంచి వినతులు స్వీకరించి వాటి పరిష్కారంకు హామీఇచ్చారు. పలువురు చిన్నారులను సిఎం ఎత్తుకున్నారు.

## ప్రజలనుంచి వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**కుప్పం, జూలై 5 ప్రభాతవార్త**



శాంతిపురం మండలం కడపల్లి వద్ద సిఎం చంద్రబాబునాయుడు నివాసం వద్ద ప్రజలనుంచి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ వినతిపత్రాలు స్వీకరించారు. సమస్యల పరిష్కారంకు తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. కాగా ఆదివారం సిఎం నివాసం వద్ద ప్రజల తాకిడి అధికంగా ఉండడంతో సిఎం చంద్రబాబునాయుడుతో పాటు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఆర్డీఒ షేక్ మహ్మద్ హుసేన్ పాల్గొన్నారు.

# మండలంలో గుజ్జు పరిశ్రమల కూలీల వేతనాలపై విచారణ జరపాలి

**పూతలపట్టు, జూలై 5, ప్రభాతవార్త**




పూతలపట్టు మండలంలో 9 గుజ్జు పరిశ్రమలు కూలీల వేతనాలపై మరియు పరిస్థితులు పనిచేస్తున్న

కార్మికులకు రోజుకు కేవలం రూ. 300 మాత్రమే చెల్లిస్తున్నారని, అయితే రికార్డుల్లో మాత్రం ఒక్కో కార్మికుడికి రూ. 500 నుంచి రూ. 800 వరకు వేతనం చెల్లించినట్లు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ పరిస్థితి నిజమైతే, అది కార్మికుల హక్కులను హరించే తీవ్రమైన అంశం.కార్మికులు తమ శ్రమతో ఫ్యాక్టరీ అభివృద్ధికి తోడ్పడుతుంటే, వారికి చట్టబద్ధమైన, న్యాయమైన వేతనం అందించడం యాజమాన్యం బాధ్యత. కానీ వాస్తవంగా తక్కువ వేతనం చెల్లించి, రికార్డుల్లో ఎక్కువ మొత్తాన్ని చూపించడం వల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, ప్రభుత్వ చట్టాలు, కార్మిక సంక్షేమ నిబంధనలు కూడా ఉల్లంఘించబడే అవకాశం ఉంది. ఇలాంటి ఆరోపణలపై సంబంధిత కార్మిక శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి. అక్రమాలు జరిగాయని తేలితే, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అలాగే కార్మికులకు బకాయి వేతనాలు, ఇతర చట్టబద్ధమైన హక్కులు అందేలా చర్యలు తీసుకోవాలి. కార్మికుల శ్రమకు తగిన గౌరవం, న్యాయమైన వేతనం, పారదర్శకమైన వేతన వ్యవస్థ ఉండటం ప్రతి సంస్థ బాధ్యత. కార్మికుల సంక్షేమం కాపాడబడినప్పుడే పరిశ్రమల అభివృద్ధి కూడా స్థిరంగా ఉంటుంది. అందువల్ల ఈ ఆరోపణలపై నిష్పాక్షిక విచారణ జరిపి, నిజానిజాలను వెలికితీయడం అవసరం. దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరపాలన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## పంద్యాలమడుగులో ఘనంగా మునేశ్వర స్వామి దేవర

**రామకుప్పం, జూలై 5 ప్రభాతవార్త**



మండల పరిధిలోని పంద్యాలమడుగు గ్రామంలో ఘనంగా ఊరు మునేశ్వర స్వామి దేవర గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ప్రతి ఇంటి వద్ద మహిళలు, యువత పెద్దలు కలిసి డబ్బులు, మంగళ వాయిద్యాల మధ్య మునేశ్వర స్వామి ప్రతిమ వద్ద చేరుకున్నారు. స్వామివారికి పొంగళ్ళు పెట్టి, ప్రసాదాన్ని మునేశ్వర చెట్టుకు నిసురుతారు. అనంతరం జంతు బలిదానం చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తెచ్చుకుంటారు. ప్రతి ఇంట్లో బంధుమిత్రులతో కలిసి భోజనాలు ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి చికిత్స శిబిరానికి అనూహ్య స్పందన

**బైరెడ్డిపల్లి జులై 5 ప్రభాతవార్త**



బైరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రతినెల మొదటి ఆదివారం నిర్వహించేటటువంటి ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. కుప్పం పీఈఎస్ ఆసుపత్రి వారిచే నిర్వహించేటటువంటి ఈ కార్యక్రమానికి బైరెడ్డిపల్లి మండల ప్రజలు పాల్గొని పరీక్షలు నిర్వహించుకున్నారు.47 మంది పరీక్షలు నిర్వహించుకోగా ఏడు మందికి కుప్పం పిఈఎస్ ఆసుపత్రికి తరలించడం జరిగినది.వీరికి కంటిశస్త్ర చికిత్స చేసి ఉచితముగా కంటి అద్దములు,కావలసినటువంటి మందులు వారికి భోజన సౌకర్యాలు రవాణా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని మహతి ఫౌండేషన్ కార్య నిర్వాహక సభ్యులు శ్రీనివాసులు తెలియజేశారు.

## అనాథలైన చిన్నారులకు గ్రామస్తుల అండ

- రూ. 1 లక్ష 30 వేల ఆర్థిక సాయం

**పూతలపట్టు, జూలై 5, ప్రభాతవార్త**



పూతలపట్టు మండలం వేపనపల్లి పంచాయితీ చెందిన రమేష్ వయసు 42 మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రమేష్ దురదృష్టవశాత్తు మృతి చెందడంతో ఆయన ఇద్దరు కుమార్తెలు పూర్తిగా అనాథలుగా మారారు. ఇప్పటికే తల్లిని కోల్పోయిన ఆ చిన్నారులు తండ్రి మరణంతో దిక్కుతోచని స్థితిలోకి చేరడం గ్రామస్థులను కలచివేసింది. ఈ విషాద ఘటన గురించి తెలుసుకున్న గ్రామ పెద్దలు, యువకులు, దాతలు మానవత్వంతో స్పందించి విరాళాలు సేకరించారు. గ్రామస్తుల సహకారంతో మొత్తం రూ. 1 లక్ష 30 వేల నగదును సేకరించి, చిన్నారుల భవిష్యత్తు అవసరాల కోసం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. చిన్నారుల విద్య, భవిష్యత్తు కోసం అవసరమైన సహకారాన్ని అందించేందుకు గ్రామం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.గ్రామస్తుల ఈ ఉదారత స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది. కష్టకాలంలో తోటి మనుషులకు అండగా నిలవడం ద్వారా మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. గ్రామ పెద్దలు వడ్డార్లపల్లి బి హేమాద్రి, మనోహర్, పురుషోత్తం, సందీప్, మునీంద్ర, సురేష్, వి. రవి, దిలీప్, రజినీకాంత్, మురహరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయానికి లక్ష విరాళం

**కాణిపాకం, జూలై 5 ప్రభాతవార్త:**



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న అభివృద్ధి పను లకు ఓ భక్తుడు ఆదివారం లక్ష రూపా యలను విరాళంగా అందజేశారు. ఈమేరకు పలమనేరుకు చెందిన శశికుమార్ అనే భక్తు డు దేవస్థానం అభివృద్ధి కోసం 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని కుటుంబసభ్యులతో కలసి టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజినాయుడుకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## పేదల జీవితాలు బంగారు మయం కావాలి ముఖ్యమంత్రి చంద్రబాబు

**శాంతిపురం , జూలై 5 ప్రభాతవార్త**

పేదరిక నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యంతో కూడిన శాశ్వత పరిష్కారంగా పీ4 (పబ్లిక్‌ప్రైవేట్‌పీపుల్ పార్ట్‌నర్‌షిప్ ఫర్ ప్రాస్పెరిటీ) కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పేదల జీవితాలు బంగారు మయం కావాలనే ఉద్దేశ్యంతోనే పీ4 ద్వారా బంగారు కుటుంబాలుమార్గదర్శుల విధానాన్ని అవలంభిస్తున్నామని చెప్పారు. కుప్పం పర్యటనలో భాగంగా ఆదివారం పీ4 మార్గదర్శులు, బంగారు కుటుంబాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బంగారు కుటుంబాల ఆర్థిక, సామాజిక అభ్యున్నతే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న మెగా, అదానీ, టీవీఎస్ మోటార్ సైకిల్స్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. బంగారు కుటుంబాలు కేవలం ప్రభుత్వ సహాయంపై ఆధారపడే పరిస్థితిలో కాకుండా, ఆర్థికంగా ఎదిగి ఇతరులకు సైతం చేయూతనిచ్చే స్థాయికి చేరుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఇందుకోసం బంగారు మిత్రల సహకారంతో ప్రతి కుటుంబం స్థితిగతులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పీ4 కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో జీరో పావర్టీ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని చంద్రబాబు తెలిపారు. దీనిని ఎంబీకే-10:20 నమూనాగా అమలు చేస్తున్నామని, సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం మంది ప్రజలు పేదరికంలో ఉన్న 20 శాతం కుటుంబాలకు అండగా నిలవాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు వివరించారు.

## పోలీస్ గ్రీవెన్స్ రద్దు

**చిత్తూరుహెల్త్, జులై 5 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రతి సోమవారం జిల్లా పాత పోలీసు కార్యాలయంలో ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో నిర్వహించే పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఈ వారం రద్దు అయ్యింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనలో వుండటంతో ఈ మేరకు సోమవారం జరిగే పోలీసు ప్రజా ఫిర్యాదుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను రద్దు చేసినట్లు ఎస్పీ తుషార్ డూడి ఓ ప్రకటనలో తెలిపారు.

వార్త, సోమవారం 6, జులై 2026

చెలి

# ఊబకాయం తగ్గేదెలా ?



ప్రస్తుత సమాజంలో ఊబకాయం ఎంతో ప్రమాదకరంగా పరిణమిస్తోంది. ఆరోగ్య సమస్యల్లో ఇది ప్రధాన సమస్యగా మారుతోంది. మారుతున్న జీవన విధానంలో ఆహార అలవాట్లు మారుతుండటం ఊబకాయం (ఒబెసిటీ) వ్యాధికి కారణమని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. శారీరక వ్యాయామం లేకపోవడం ఇందుకు కారణం. పెద్దలతో పాటు చిన్నారులు ఊబకాయం బారినపడడం ఆందోళన కల్గిస్తుంది.

**సమస్య ఇలా..** పెద్దవారిలో సహా, చిన్నపిల్లలు 20 శాతం ఈ ఊబకాయం వ్యాధి బారినపడుతున్నారు. నెయ్యి, డాల్డా, నూనె అధిక మోతాదులో కలిసిన ఆహార పదార్థాలు ఎక్కువగా తినటంతో రక్తంలో కొవ్వు శాతం పెరుగుతుంది. దీని కారణంగా ఊబకాయ బాధితుల్లో 40 శాతం మంది గుండెపోటుకు గురవుతున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం సమస్యలు వీరిని పట్టిపీడిస్తున్నాయి. పక్షవాతం, నరాల సమస్యలు వంటివి దారితీస్తున్నాయి. గత పదేళ్లలో ఆహార అలవాట్లు ఇతరత్రా కారణాల వల్ల చిన్నారుల్లో ఊబకాయ సమస్యలు తీవ్రంగా ఉంది.

**ముందు జాగ్రత్తలు..** సమతుల్యమైన ఆహారపు అలవాట్లు రోజు తీసుకోవాలి. వ్యాయమాన్ని కొనసాగిస్తే బరువు పెరగకుండా కాపాడు కోగలుగుతాం. ఒబెసిటీకి గురయ్యాక చేసే వర్కవుట్ల కంటే ముందస్తూ జాగ్రత్తలు పాటించాలి.

**వ్యాయమాలు చేయాలి...** చాలామంది ఒబెసిటీకి గురవుతుంటారు. మొదటి నుంచే బరువు పెరుగకుండా సమతుల్యత పాటిస్తే బరాయాన్ని కచ్చితంగా నివారించవచ్చు. మంచి ఆహారపు అలవాట్లు, మానసిక ప్రశాంతత, రోజు వ్యాయమాలు చేయాలి.

**జాగ్రత్తలు ఇవే..** ★. ఊబకాయ సమస్యతో బాధపడేవారు శరీర బరువు తగ్గాలంటే వారంలో రెండు రోజులు ఉపవాసం చేయాలి. ★ 20 ఏళ్లు దాటినవారు ప్రతీరోజు 2,500 కేలరీలు తీసుకోవాలి. ఏ ఆహారం తీసుకున్న ఈ కెలరీలు దాటకుండా చూసుకోవాలి. మిగిలిన రెండు రోజుల్లోకేవలం పావు వంతు అంటే 500 కేలరీలు మాత్రమే తీసుకోవాలి. కార్బొహైడ్రేట్లు తక్కువగా ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. కూరగాయలతోపాటు అన్నానికి బదులు రాగి, జొన్న, చేపలు, చికెన్ తీసుకోవాలి. ★ కాఫీ టీ తీసుకోవచ్చు. తరచూ నీటిని తాగుతూ ఉండాలి. □

# సౌందర్యానికి తులసి

మచ్చలేని సౌందర్యాన్ని సొంతం చేసుకోవడానికి మార్కెట్లో లభించే వివిధ సౌందర్య ఉత్పత్తులే కాదు.. సహజసిద్ధమైన పదార్థాలు కూడా ఉపయోగపడతాయి. మన ఇంట్లో ఉండే తులసి ఆకులు కూడా ఇదే కోవకు వస్తాయంటున్నారు నిపుణులు.



**మొటిమలకు..**

✦ తాజా తులసి ఆకులను తినడం వల్ల మొటిమలు క్రమంగా తగ్గు ముఖం పడతాయి. తాజా ఆకులను మెత్తగా చేసుకొని మొటిమలపై రాసినా ఫలితం ఉంటుంది.

✦ తులసి ఆకులను నీటిలో ఉడికించి చల్లార్చి ఆ ద్రావణాన్ని టోనర్‌గా కూడా వాడుకోవచ్చు. దీనివల్ల మొటిమలు తగ్గడమే కాదు. ముఖ చర్మం కాంతివంతంగా కూడా తయారవుతుంది. తులసి పొడిని రోజ్‌వాటర్‌తో కలిపి ముఖానికి పట్టిస్తే చర్మ రంధ్రాలు తెరుచుకొని మొటిమలు, ఇతర చర్మ సంబంధ సమస్యలు తగ్గుతాయి.. అదేవిధంగా తులసి ఆకుల రసానికి పుదీనా ఆకుల రసం కలిపి ముఖానికి పట్టిస్తే మొటిమల నుంచి ఉపశమనం కలుగుతుంది.

**నల్లమచ్చల నివారణకు..** ముఖంపై నల్లని మచ్చలను నివారించడంలో తులసి బాగా పని చేస్తుంది. తులసి ఆకుల రసానికి అంతే మెతాదులో నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలి. అరగంట తర్వాత చల్లని నీటితో కడగాలి. ఇలా క్రమం తప్పకుండా రోజుకు ఒకసారి చేయడం వల్ల ముఖంపై ఉన్న నల్లమచ్చలు తగ్గడంతో పాటు చర్మం కాంతివంతంగా మారుతుంది. □

# హ్యాపీ చాకొలెట్ డే !







ప్రపంచ చాక్లెట్ దినోత్సవం లేదా అంతర్జాతీయ చాక్లెట్ దినోత్సవం ప్రతి ఏటా జూలై 7న జరుపుకుంటారని మీకు తెలుసా!

తెలుసుకుంటే ఎంతో ఉంటుంది. తింటేచాలా ఉంటుంది. చాక్లెట్లు మంచి రుచినే కాదు మంచి ఆరోగ్యాన్నిస్తాయి. చాకొలేట్ తింటే 'బాలల విందు. భలే పసందుగా అనిపిస్తుంది. చాక్‌లెట్ బుగ్గనసందడి చేస్తునంత సేపూ మధురానుభూతి చవ్వరించే యచ్చు. అందకే పిల్లలు చాక్‌లెట్‌ను వదలరంటే వదలరు. గుండె ఆరోగ్యాన్ని చైతన్య పరుస్తుంది. చాక్లెట్ గొంతు నొప్పికి ఒదార్పు థెరపీగా పనిచేస్తుంది. జ్ఞాపకశక్తిని పదును పెడుతుంది. మెదడును వృద్ధాప్యం నుండి రక్షిస్తుంది. ప్రపంచవ్యాప్త చాక్లెట్ ప్రేమికులంతా ఏటా నాలుగు సార్లు చాక్లెట్ డే వేడుకలలో చాక్లెట్ అత్యంత రుచికర ట్రీట్‌ల ఆస్వాదించడానికి ఉవ్విళ్లూరుతుంటారు. అంతర్జాతీయ నేషనల్ కన్ఫెక్షనర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ప్రకారం, నాలుగు చాక్లెట్ డే ఉన్నాయి. జూలై 7న , సెప్టెంబరు 13 ,అక్టోబరు 28 , డిసెంబరు 28న వీటి నేపథ్యాన్ని ఒక్కో సందర్భంలో మరోలా ఉం టుంది. ఐరోపా లో చాక్లెట్ చరిత్రకుగల అవినా భావ సంబంధం ఉంది. ఆధునిక చాక్లెట్ బార్‌లను జులై 7, 1847న యూరప్‌లో ప్రవేశపెట్టినట్లు ఆహార చరిత్రకారులు పేర్కొన్నారు. కోకో వెన్న కరిగించి చాక్లెట్ తయారీ చేసిన వ్యక్తి జోసెఫ్ ఫ్రై ఆయన రూపకల్పనలో తొలి మిల్క్ చాకొలేట్ వెలుగు చూసింది.

అప్పటి నుండి చాక్లెట్ తయారీదారులు దాని ఆకృతి, రుచిని మెరుగు పరిచే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. చాక్లెట్ **తయారీ ఇలా..!** చాక్లెట్ కోకో చెట్టు పండ్ల నుండి తయారవుతుంది, కోకో గింజలు చేదు రుచితో ఉంటాయి. కోకో పండ్లను వేడి చేసి షెల్‌ను తొలగించిన అనంతరం గ్రైండింగ్ వల్ల కోకో బీన్స్ లిక్కర్‌గా మారుతుంది. అవే చాకొలేట్‌గా తయారవుతాయి. కోకో బీన్స్ గింజలను అధిక ఉష్ణోగ్రత వద్ద వేయించడంతో ఆ వేడిమిరంగు, రుచిని పెంచుతుంది. అదే సమయంలో తేమను తగ్గిస్తుంది, వినోవర్ బయటి పొట్టును పునరుద్ధరిస్తుంది. కోకో నిబ్స్. మిల్లింగ్‌కోకో నిబ్స్ నిబ్ మిల్లులో వేడి పీడనంతో ద్రవ కోకో రాశిని ఏర్పరుస్తుంది. వెచ్చగా, చీకటిగా, చేదుగా ఉండే మిక్సింగ్ కోకో ద్రవాన్ని నొక్కి, కోకా బటర్, వనిల్లా, ఐసింగ్ షుగర్‌తో కలిపి మిల్క్ చాక్లెట్ తయారు చేస్తే మిల్క్ పౌడర్ కలుపుతారు. ఫలితంగా చాక్లెట్ పేస్ట్‌ను ఫైన్ పౌడర్‌గా ట్యామింగ్ చేయడంతో అద్భుతమైన సున్నిత చాక్లెట్ ఇస్తుంది . చాక్లెట్ పేస్ట్ మళ్లీ ద్రవంగా మారుతుంది. ఈ చివరి దశలో చాక్లెట్ గంటల తరబడి చిలకడం కారణంగా చాక్లెట్ మిశ్రమాలను అభివృద్ధి చేసుకోవచ్చు. ఆల్కహాల్‌ను పంచదార , కోకో వెన్నతో కలిపి తయారైనదే చాకొలేట్ ఇతర ప్రసిద్ధ ఆహార పదార్థాల మిశ్రమాలతో, చాక్లెట్ కూడా కాలక్రమేణా అభివృద్ధి చెందింది. మిల్క్ చాక్లెట్, వైట్ చాక్లెట్ నుండి డార్క్ చాక్లెట్ వరకు ఎన్నోరకాలు ... ఒక్కటి

- ఎం.యశస్వి

# శివుడాజ్ఞ !

"శివుడాజ్ఞ లేకుండా ఒక ఆకు కూడా కదలదు" అనే మాట భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో ఎంతో గంభీరమైన భావాన్ని వ్యక్తం చేస్తుంది. శివుడి ఆజ్ఞ అంటే భయపెట్టే శాసనం కాదు; అది ధర్మాన్ని నిలబెట్టే దివ్య సంకల్పం. భక్తుడు తన జీవితంలో ఎదురయ్యే ప్రతి సంఘటనను శివసంకల్పంగా స్వీకరించినప్పుడు మనసులోని ఆందోళనలు క్రమంగా తొలగిపోతాయి. విజయం వచ్చినా వినయం, అపజయం వచ్చినా సహనం కలుగుతాయి. ఎందుకంటే "ఇది కూడా శివుడి ఆజ్ఞలో భాగమే" అనే విశ్వాసం భక్తునికి ఆత్మబలాన్ని అందిస్తుంది. శివుడు కేవలం సంహారకర్త మాత్రమే కాదు; సృష్టి, స్థితి, లయలకు మూలకారణమైన పరమశివుడు. ఆయన ఆజ్ఞలోనే కాలచక్రం తిరుగుతుంది. ప్రకృతి తన ధర్మాన్ని నిర్వర్తిస్తుంది. జీవులు తమ కర్మఫలాలను అనుభవిస్తారు. పురాణాలలో మహాదేవుడు తన భక్తులను ఎన్నో విధాలుగా పరీక్షించిన సందర్భాలు కనిపిస్తాయి. అయితే ప్రతి పరీక్ష వెనుక భక్తుని ఆధ్యాత్మిక ఉన్నతికి దారి చూపే దివ్య ఉద్దేశమే దాగి ఉంటుంది. మార్కండేయుడి అచంచల భక్తి, కన్నప్ప నాయనారుని అపారమైన ప్రేమ, నందీశ్వరుని అఖండ సేవాభావం ఇవన్నీ శివుడాజ్ఞను హృదయపూర్వకంగా అనుసరించిన మహోన్నత ఉదాహరణలు.నేటి వేగవంతమైన జీవితంలో మనిషి అనేక సందిగ్ధ పరిస్థితులను ఎదుర్కొంటున్నాడు. సంపద, పదవి, పేరు ఉన్నా మనశ్శాంతి కొరవడుతోంది. అలాంటి సమయంలో "ఓం నమః శివాయ" అనే పంచాక్షరి మంత్రాన్ని భక్తిశ్రద్ధలతో జపిస్తూ, శివుడి ఆజ్ఞపై విశ్వాసం ఉంచితే మనసుకు ప్రశాంతత చేకూరుతుంది. సమస్యలు వెంటనే తొలగిపోకపోయినా, వాటిని ఎదుర్కొనే ధైర్యం, వివేకం, ఓర్పు తప్పకుండా లభిస్తాయి.శివుడు వైరాగ్యానికి ప్రతీక. ఆయన బోధించే సందేశం ఎంతో సరళమైనది అహంకారాన్ని విడనాడాలి, సత్యాన్ని ఆచరించాలి, దయను పెంపొందించాలి, సమస్త జీవులను సమానంగా చూడాలి. ఈ విలువలను ఆచరించడం కూడా శివుడాజ్ఞను పాటించడమే.శివుడి కృప పొందడానికి గొప్ప యజ్ఞాలు చేయాల్సిన అవసరం లేదు. నిర్మలమైన హృదయం, నిష్కపటమైన భక్తి, నిస్వార్థ సేవాభావం ఉంటే చాలు. భక్తుని హృదయంలో వెలిగే ప్రేమదీపమే మహాదేవునికి అత్యంత ప్రీతికరమైన నైవేద్యం. మన జీవితంలో జరిగే ప్రతి సంఘటన వెనుక పరమశివుని దివ్య సంకల్పం ఉందనే విశ్వాసం కలిగినవారికి భయం ఉండదు. ఆ విశ్వాసమే జీవితాన్ని ధర్మమార్గంలో నడిపించే వెలుగు. శివుడాజ్ఞను శిరసావహించిన భక్తునికి ప్రతి అడుగు ఆధ్యాత్మిక ప్రగతికి నాంది అవుతుంది. □

# ఉల్లిపొట్టుతో ఆరోగ్యం

ఇంట్లో వంటచేసేటప్పుడు కచ్చితంగా ఉల్లిపాయ వేయాల్సిందే. తర్వాత వాటి పొట్టుని పారేస్తాం. కానీ దాంతో ఇతరత్రా ఆరోగ్య ప్రయోనాలూ ఉన్నాయి. అవేంటో చూసేద్దాం. కొన్ని సార్లు అలర్జీల కారణంగా పాదాలు దురద పెడుతుంటాయి. అలాంటప్పుడు ఉల్లి, వెల్లుల్లి పొట్టును గోరువెచ్చని నీటిలో వేసి పాదాలను ఆ నీటిలో ఉంచితే చాలు. దీనిలోని యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తాయి. చాలామందిలో నిద్రలేమి సమస్య ఉంటుంది. దాన్ని తగ్గంచడానికి ఉల్లిపొట్టు ఉపయోగపడుతుంది. దీనిలోనూ పోషకాలూ, ఖనిజాలూ నిండుగా ఉంటాయి. ఒక కప్పు నీటిని వేడి చేసి అందులో ఉల్లిపొట్టు వేసి మూడు నిమిషాలు మరగనివ్వాలి. అందులో కాస్త నిమ్మకాయరసం, తేనె జోడించి ఆరోగ్యకరమైన టీని ఆస్వాదించవచ్చు. ఇది ఇంద్రియాలను శాంతపరిచి, కమ్మని నిద్రని అందిస్తుంది. ఆ. పొట్టు మరిగించిన నీళ్లు క్రిమిసంహారకంగా పనిచేస్తాయి.గొంతులో నొప్పి, మంటను తొలగిస్తాయి. శ్వాసకోశ సమస్యలు రాకుండా ఉంటాయి. గొంతు ఇన్‌ఫెక్షన్లురావు. □

# 'రావు బహదూర్' సక్సెస్ మీట్



శ్రీచక్రాస్ ఎంటర్టైన్మెంట్స్,ఎ+ఎస్ మూవీస్, మహాయాన మోషన్ పిక్చర్స్ బ్యానర్ల మీద చింతా గోపాలకృష్ణా రెడ్డి, అనురాగ్ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించిన చిత్రం 'రావు బహదూర్'. జీఎంబీ ఎంటర్టైన్మెంట్ సమర్పణలో వచ్చిన ఈ సినిమాకి వెంకటేష్ మహా దర్శకత్వం వహించారు. ఈ మూవీలో సత్య దేవ్, దీపా థామస్ జంటగా నటించారు. సత్య దేవ్ మాట్లాడుతూ..'ప్రమోషన్స్ టైంలో ఎవరైనా సరే సినిమా గురించి ఎక్కువగానే చెబుతుంటారు. కానీ మేం మాత్రం మూవీకి పని చేసినప్పుడు మాకు ఎలాంటి ఫీలింగ్ కలిగిందో.. అదే ఫీలింగ్‌నే నేను ప్రమోషన్స్‌లో మాట్లాడాను.'బాహుబలి','ఆర్ఆర్ఆర్' తర్వాత మా 'రావు బహదూర్' తెలుగు సినిమాకు ప్రతినిధిగా ఉంటుందని చెప్పాను అన్నారు. వెంకటేష్ మహా మాట్లాడుతూ.. 'రావు బహదూర్' కథను సత్య దేవ్ నమ్మాడు. ఈ సినిమాని అనురాగ్, శరత్‌లు నమ్మడం వల్లే ఇంత వరకు వచ్చింది. మేం నమ్మి వేసిన ప్రతీ అడుగు విజయ తీరానికి చేర్చింది' అన్నారు. చింతా గోపాలకృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. 'రావు బహదూర్' సినిమాకి సపోర్ట్ చేసిన మహేష్ బాబు గారికి, నమ్రత గారికి థాంక్స్. మీడియా కూడా మాకు సపోర్ట్ చేస్తోంది' అన్నారు. నిర్మాత రాజశేఖర్ మాట్లాడుతూ..'మహా అన్నని నాకు పరిచయం చేసిన దినేష్ అన్నకి థాంక్స్. అనురాగ్, శరత్ నుంచి చాలా నేర్చుకున్నాను. సత్య దేవ్, దీపా గారికి థాంక్స్' అన్నారు. శరత్ చంద్ర మాట్లాడుతూ..'రావు బహదూర్' ప్రీమియర్లకు మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమా స్టార్టింగ్‌లో కొంచెం అటూ ఇటూ రెస్పాన్స్ వచ్చింది. కానీ చివరకు మాత్రం అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది' అన్నారు. అనురాగ్ రెడ్డి మాట్లాడుతూ..'రావు బహదూర్' సినిమాకి అన్ని రకాల రివ్యూలు వస్తున్నాయి. చిత్రంలోని డెప్త్ గురించి గొప్పగా మాట్లాడారు' అన్నారు. దీపా థామస్ మాట్లాడుతూ..'నేను ఎక్కడకు వెళ్లినా సరే 'రావు బహదూర్' అనే గొప్ప చిత్రంలో పని చేశానని గర్వంగా చెప్పుకుంటాను. ఇలాంటి ఓ గొప్ప అవకాశాన్ని ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అన్నారు.

# 'ఓ..! సుకుమారి' నుంచి సాంగ్ రిలీజ్



యంగ్ హీరో తిరువీర్, ట్యాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ జంటగా నటించిన విలేజ్ ఎంటర్టైనర్ 'ఓ.! సుకుమారి'. భరత్ దర్శన్ ఈ మూవీతో దర్శకుడిగా పరిచయం కాబోతోన్నారు. గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై మహేశ్వరరెడ్డి మూలి ఈ సినిమాని నిర్మిస్తున్నారు. జూలై 17న ఈ సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్స్, టీజర్, సాంగ్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈక్రమంలో చిత్రం నుంచి 'ప్రేమ.. ప్రేమిస్తున్నా'అనే రొమాంటిక్, మెలోడీ పాటను విడుదలచేశారు. ఈ పాటను జేమ్స్ టకారా ఆలపించారు. పూర్ణాచారి లిరిక్స్ ఎంతో చక్కగా ఉన్నాయి. విలేజ్ వాతావరణం, హీరో హీరోయిన్ ట్రాక్, సింపుల్ కొరియోగ్రాఫీ పాటను అందంగా మలిచింది. రజాకార్, పొలిమేర చిత్రాలకు సినిమాటోగ్రఫీ చేసిన సి.హెచ్. కుషేందర్ ఈ చిత్రానికి కెమెరామ్యాన్. ఎం.ఎం. కీరవాణి శిష్యుడు భరత్ మంచిరాజు సంగీతం సమకూరుస్తారు.

# 'చెన్నై లవ్ స్టోరీ' ఫోర్త్ సింగిల్ రిలీజ్



"కలర్ ఫోటో", "బేబి" వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన మేకర్స్ ఎస్ కేఎన్, సాయి రాజేష్ కాంబినేషన్‌లో "చెన్నై లవ్ స్టోరి" సినిమా రూపొందుతోంది. శనివారం ఈ చిత్రంనుంచి ఫోర్త్ సింగిల్ హోయిలా.. హోయిలా రిలీజ్ ఈవెంట్ విజయవాడలో జరిగింది. ఈ సందర్భంగా సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "చెన్నై లవ్ స్టోరి" సినిమా పాటలు మెలోడియస్‌గా ఉన్నాయి. ఈ చిత్రంలోని పాటలు చూస్తుంటే కిరణ్ మన పొరిగింటి కుర్రాడిలా సహజంగా కనిపించారు' అన్నారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ 'కిరణ్ నాకు బాగా పరిచయమున్న హీరో. సెటిల్డ్ పర్ ఫార్మెన్స్‌తో సహజంగా నటిస్తూ ఆకట్టుకుంటాడు. ఈ సినిమా కూడా ఆయనకు మంచి పేరు తీసుకురావాలి. శ్రీ గౌరిప్రియ తెలుగమ్మాయి. నటించడమే కాదు బాగా పాటలు పాడుతుంది. మీ నెక్స్ మూవీలో గౌరి ప్రియతోనే పాటలు పాడించండి' అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ 'ఈ థియేటర్ నాకు బాగా కలిసొస్తుంది. మీతో కలిసి ఈ రోజు "చెన్నై లవ్ స్టోరీ" సాంగ్స్ చూస్తుంటే ఎప్పుడెప్పుడు మీతో కలిసి సినిమా చూద్దామా అనిపిస్తోంది' అన్నారు. ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ 'ఈ ఈవెంట్ వైజాగ్‌లో చేయాల్సి ఉండేది. వర్షం కారణంగా విజయవాడకు వెన్యూ మారింది. ఈవెంట్ మా సొంతూరు విజయవాడకు రావడం నాకు హ్యాపీగా అనిపిస్తోంది' అన్నారు. హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ మాట్లాడుతూ విజయవాడ అంటే నాకు చాలా ఇష్టం. మా మూవీ ఈవెంట్ ఇక్కడ మీ మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉంది" అన్నారు. ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లాడుతూ 'నా సొంతూరు విజయవాడలో మా "చెన్నై లవ్ స్టోరి" సినిమా ఈవెంట్ జరుపుకోవడం సంతోషంగా ఉంది" అన్నారు.

# 'గుర్తుకొస్తున్నాయి' సిరీస్ గురించి అందరూ గొప్పగా మాట్లాడుకుంటున్నారు

తెర

## సక్సెస్ మీట్‌లో నిర్మాత శరత్ చంద్ర నాయుడు..



విరాజ్ అశ్విన్, యశశ్రీ రావు జంటగా శరత్ చంద్ర నాయుడు నిర్మించిన సిరీస్ 'గుర్తుకొస్తున్నాయి'. ఈ సిరీస్‌ను వినోద్ గాలి తెరకెక్కించారు. రోహిణి హట్టంగడి, శివ నారాయణ నరిపెద్ది, ప్రియదర్శిని రామ్ తదితరులు ఈ సిరీస్‌లో ముఖ్య పాత్రలను పోషించారు. ఈ సిరీస్ ప్రస్తుతం ఈటీవీ విన్‌లో సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఈ క్రమంలో విజయోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ మేరకు నిర్వహించిన సక్సెస్ మీట్‌లో.. విరాజ్ అశ్విన్ మాట్లాడుతూ "నేను కొత్తగా ప్రయత్నించిన ప్రతీ సారి తెలుగు ఆడియెన్స్ నన్ను సపోర్ట్ చేస్తూనే ఉన్నారు. 'గుర్తుకొస్తున్నాయి' సిరీస్‌కి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో అని చాలా భయపడ్డాను. కానీ సిరీస్ బయటకు వచ్చాక.. అందరూ ఫోన్స్ చేసి ప్రశంసిస్తున్నారు. నవ్వాం, ఏడ్చాం.. ఇలాంటి పాత్రను చేసినందుకు థాంక్స్ అని నాతో చెప్పి పొగుడుతున్నారు. శరత్ గారు ఈ ప్రాజెక్ట్‌ని ఇష్టపడి కాదు, ప్రేమించి చేశారు. వినోద్ గారు ఈ సిరీస్ కోసం దాదాపు రెండేళ్లు కష్టపడ్డారు. సాయి గారు, భరణ్ గారు మాకు ఎంతో సపోర్ట్ చేశారు. రాజశేఖర్ మంచి కథను మాకు ఇచ్చారు. నాకు ఈ జర్నీలో సపోర్ట్ చేసిన సిద్ధు, గోపీ, రాఘవ్‌లకు థాంక్స్. యశశ్రీ మాకు చాలా సపోర్ట్ చేశారు. చైల్డ్ ఆర్టిస్ట్స్ అందరూ అద్భుతంగా నటించారు. ఎడిటర్ శ్రీధర్ మా సిరీస్‌ను ఇష్టపడ్డారు కాబట్టే ఇంత గొప్పగా ఎడిట్ చేశారు. మా సిరీస్ ఫ్యామిలీ అందరికీ నచ్చేస్తోంది' అన్నారు.

నిర్మాత శరత్ చంద్ర నాయుడు మాట్లాడుతూ..'ఏడాదిన్నర పాటుగా ఈ 'గుర్తుకొస్తున్నాయి' మా నిద్రలేని రాత్రుల్లో, మా చర్చల్లో ఉంది. కానీ ఇప్పుడు ప్రతీ ఒక్కరి గుండెల్లో ఉంది. మాకు ఈ జర్నీలో సపోర్ట్ చేసిన కాస్ట్ అండ్ క్రూ అందరికీ థాంక్స్" అన్నారు. ఈటీవీ వైస్ ప్రెసిడెంట్ సాయి కృష్ణ మాట్లాడుతూ.. 'గుర్తుకొస్తున్నాయి' గుర్తు చేస్తుంది, గుర్తుండిపోతుంది. ఇంతలా ఆదరిస్తున్న ప్రతీ ఒక్కరికీ థాంక్స్"అన్నారు.

ఈటీవి విన్ కంటెంట్ హెడ్ భరణ్ మాట్లాడుతూ.. "మా 'గుర్తుకొస్తున్నాయి' అలా అందరికీ ఎప్పుడూ గుర్తుండిపోతుంది" అన్నారు. దర్శకుడు వినోద్ గాలి మాట్లాడుతూ.. 'గుర్తుకొస్తున్నాయి' సిరీస్‌ని నాకు ఇచ్చిన శరత్ గారికి, నితిన్‌కి, భరణ్‌కి, సాయి గారికి థాంక్"అన్నారు. యశశ్రీ మాట్లాడుతూ.. 'గుర్తుకొస్తున్నాయి' సిరీస్‌ను ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియెన్స్‌కి థాంక్స్. నాకు ఈ సిరీస్‌లో అవకాశం ఇచ్చిన శరత్ గారికి, వినోద్ గారికి థాంక్స్"అన్నారు. క్రియేటివ్ ప్రొడ్యూసర్ ప్రమదేష్ మాట్లాడుతూ.. 'నాకు ఈ అవకావం ఇచ్చిన సాయికి థాంక్స్. ఇది బ్లాక్ బస్టర్ అవుతుందని నేను ముందే నమ్మాను. ఈ సిరీస్‌ను సక్సెస్ చేసిన అందరికీ థాంక్" అన్నారు.

# NN5 పూజా కార్యక్రమంతో ప్రారంభం



వరుసగా మూడు విజయవంతమైన చిత్రాలను అందించిన యంగ్ హీరో నార్నే నితిన్, ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో రాబోతున్నారు. 'జూనియర్' చిత్రంతో దర్శకుడిగా పరిచయమైన రాధాకృష్ణ రెడ్డితో ఒక యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ కోసం జతకట్టారు. NN5 చిత్రాన్ని కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మిస్తుండగా, లోహిత ఎన్.కె క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. వివిధ చిత్ర పరిశ్రమలలో భారీ స్థాయి చిత్రాలను నిర్మిస్తూ దేశంలోని అగ్రశ్రేణి నిర్మాణ సంస్థలలో ఒకటిగా కెవిఎన్ ప్రొడక్షన్స్ గుర్తింపు పొందింది. అద్భుతమైన సినిమాటిక్ అనుభవాలను అందించే తమ మార్క్ ను కొనసాగిస్తూ, ఈ సంస్థ చిత్రాన్ని అత్యున్నత నిర్మాణ విలువలతో రూపొందిస్తోంది. ఇందులో నార్నే నితిన్ సరికొత్తగా కనిపించనున్నారు. ఈ చిత్రంలో నార్నే నితిన్ సరసన అనికా సురేంద్రన్, మేఘా శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రేక్షకులలో భారీ ఆసక్తిని రేకెత్తించింది. ఈ రోజు సంప్రదాయ పూజా కార్యక్రమంతో చిత్రం ఘనంగా ప్రారంభమైంది. ముహూర్తపు షాట్‌కు నిర్మాత వెంకట్ కె నారాయణ క్లాప్ కొట్టగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్ కెమెరాను ఆన్ చేశారు. మ్యాడ్ చిత్ర దర్శకుడు కళ్యాణ్ శంకర్ ప్రారంభ షాట్‌కు దర్శకత్వం వహించగా, వెంకట్ కె నారాయణ స్క్రిప్ట్‌ను దర్శకుడు రాధాకృష్ణకు అందజేశారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం పని చేస్తోంది. వివేక్, మెర్విన్ ద్వయం దీనికి సంగీతం సమకూరుస్తున్నారు. రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీ, నిరంజన్ దేవరమనే ఎడిటింగ్, శివ కామేష్ డి ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు. శరణ్య పోట్ల, అజయ్ గద్దె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.

## నాడన్నారు.. నేడన్నారు.. మావల్ల కాదన్నారు !

### గదులు చాలక వరాండలల్లో పాఠాలు



**కోట,జులై 5 ప్రభాతవార్త** కోట మండలం చెందోడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సం ఖ్యకు తగ్గట్టుగా తరగతి గద`లుల్లేక పోవడంతో విద్యార్థులు వరాండలల్లో కూర్చుని పాఠా లు వినవాల్సి న పరి స్థితులు ఏర్పడు తు న్నాయి. ఇక వర్షంప డితే ఆ విద్యార్థులు పరిస్థితి చెప్పనచాల దు.మరో పక్కకూ



టమి ప్రభుత్వం ఆర్భా టంగా పాఠశాలల్లో అన్ని మౌలిక వస తులు కల్పిస్తున్నామని ప్రచారాలుచేస్తున్న ఇక్కడక్షేత్ర స్థాయి లో అందుకు భిన్నం గా ఉందని విద్యార్థులు తల్లి దండ్రులు ఆ రోపిస్తున్నారు. ఇక్కడ 187 మంది విద్యా ర్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఒకటో తరగతి నుంచి పదోవ తరగతి వరకు ఇరుకు గదుల్లోని చదువుకొవాల్సి న పరిస్థితులు ఏర్ప డ్డాయి.1 నుంచి 5 వ తరగతికి ఐదు తరగతి గదులు ఉండా ల్సి ఉండగా మూడు గదుల్లోని పాఠాలు వినివాల్సి వస్తోం ది.మిగతా రెండు తరగతులను వరాండాల్లో విద్యార్థులు చదువుకుంటున్నారు. అదేక్రమంలో హైస్కూల్లో ఐదు గదు లు ఉండాల్సి ఉండగా మూడు తరగతి గదులల్లో పాఠాలు బోధిస్తున్నారు.ఇరుకు గదు ల్లో ఇక్కట్ల మధ్య చదువు కొనసాగిస్తున్నారు. నాడు నేడు తొలిదశలో ఈ పాఠశాలకు రెండు భవనాలు మంజూరైయి. భవ నాలు కొంత మేర నిర్మాణాలు పూర్తి అయ్యే సమయంలో 2024లో కూటమి ప్రభు త్వం అధికారంలోకి రావడంతో ఈ భవనాలును గురించి కూటమి ప్రభుత్వం పట్టించుకొక పోవడంతో విద్యార్థులకు అగచాట్ల తప్పడం లేదు.పై అంతస్తులో పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకు వస్తే విద్యార్థులకు సరైనరీతిలో బోధించే అవకాశముంది. సరైన వసతి లేకుండా తమ పిల్లలను పాఠశాలకు ఎలా పంపుతామని తల్లిదండ్రులు నిలదీస్తున్నారు.చెందోడు హైస్కూల్లో తరగతి గదులు అసంపూర్తి ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విషయంపై ఎంఇఒ2 మస్తానయ్యను ప్రభాతవార్త వివరణ అడగగా అధికారులతో మాట్లాడి నిధులు మంజారు అయ్యే కృషి చేస్తామన్నారు.

## ఎస్ఐఆర్ కష్టాలు ఇన్నిన్ని కాదయ్యా..



**కోవూరు, జూలై 5 ప్రభాతవార్త :** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్యూమరేషన్ ఫారాల భర్తీ ఓటర్లకు సవాల్‌గా మారింది. ముఖ్యంగా 2002 నాటి ఓటర్ల జాబితా వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాల్సి రావడం తో గ్రామీణ ప్రాంత ఓటర్లు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. 24 ఏళ్ల క్రితం ఓటర్ల సంఖ్య, ఓటరు గుర్తింపు కార్డు నెంబర్, సీరియల్ నెంబర్, పోలింగ్ స్టేషన్ తదితర వివరాలు తెలియన అయోమయానికి గురవుతున్నారు. దీంతో పలు ప్రాంతాల్లో ఈ సర్వే ఆశించిన మేర సాగుతున్న దాఖలాలు లేవు. రాష్ట్రంలో దొంగ ఓట్లు, మరణించిన ఓటర్లను తొలగించడంతో పాటు కొత్తగా ఓటు హక్కు కల్పించేందుకు గానూ కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను చేపట్టిన విషయం తెఇసిందే. ఖచ్చితమైన ఓటర్లను నిర్ధారించేందుకు గానూ ఎన్నికల కమిషన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2002లో చివరగా జరిగిన ఓటర్ల జాబితాను ఆధారంగా చేసుకుని మ్యాపింగ్ ప్రక్రియ చేప ట్టారు. ఎస్ఐఆర్‌లోని మొదటి కాలంలోనే 2002 నాటి ఓటర్ వివరాలు నమోదు చేయాలని ఎన్నికల సం ఘం తెలపడంతో సమస్య మరింత జటిలమైంది. ప్రస్తుతం ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నప్పటికీ 2002లో తమ పేరు ఉందా.. లేదా అనే విషయాలను తెలుసుకోవడానికి సాధారణ ప్రజలు నానా ఇబ్బం దులు పడాల్సి న పరిస్థితి ఏర్పడింది. బీఎల్‌వోల వద్ద పీడీఎఫ్ రూపంలోనే పాత జాబితా ఉండడంతో మొ బైల్ చూసి వివరాలు చెబుతున్నారు. అయితే స్మార్ట్ వినియోగం తెలియని వారు నిరక్ష్యరాస్యులు, వృద్ధులు ఈ విషయంలో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ప్రస్తుతం సర్వే చేపడుతున్న బీఎల్‌వోలకు ఎస్ఐ ఆర్‌పై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడంతో వారు కూడా ఇబ్బందులు పడాల్సి న పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసేలా దృష్టి పెట్టాలని సీనియర్ ఓటర్లు కోరుతున్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం



**నెల్లూరు, జూలై 5, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు విద్యుత్ భవన్ లో ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్.ఈ కార్యక్రమం ఉద యం 8.30 నుండి 9.30 గంటల వరకు 0861–2320427 నెం బర్‌లో నిర్వహించబడుతుందని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం తెలిపారు. అలాగే, ఏపిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ప్రతి సోమవారం తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో డయల్ యువర్ సిఎండీ కార్యక్రమాన్ని ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12.30 వరకు 8977716661 నెంబర్‌లో నిర్వహిస్తున్నారని పేర్కొ న్నారు. వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత సమస్యలు, సూచనలు నేరుగా తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఈ రాఘవేంద్రం కోరారు.

## ఏకలవ్య గురుకులంలో విద్యకరువు..

### బోధకులు లేక విద్యార్థుల ఆవేదన!
### :తెలుగు బోధనకు దిక్కులేదు
### 500 మందికి పైగా విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకం
### పట్టించుకోని అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు



**కొడవలూరు జులై 5 ప్రభాతవార్త:** మండలంలోని చంద్రశేఖరపురం గ్రా మంలో ఉన్న ఏకలవ్య గురుకుల పాఠ శాలలో ప్రభుత్వాలు విద్యార్థుల కోసం కోట్లాది రూపాయల నిధులతో వసతు లు కల్పిస్తున్నాయి. కానీ, విద్యార్థుల భవిష్యత్తుకు పునాది కావాల్సి న విద్య విషయంలో మాత్రం పరిస్థితి అగమ్య గోచ రంగా ఉంది. సరైన బోధనా సిబ్బంది లేక, ముఖ్యంగా తెలుగు భాషా బోధన కరు వై 500 మందికి పైగా విద్యార్థులు విద్యా సంవత్సరంలో వెనుకబడిపో తు న్నారు. సమస్యపై అధికారులకు, ప్రజాప్రతిని ధు లకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




**బోధకులు లేక... బోసిపోతున్న తరగతులు** ఏకలవ్య గురుకులంలో వందలాది మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. అయితే, వారికి పాఠాలు చెప్పేందుకు తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోవడం ప్రధా న సమస్యగా మారింది. మరీ ముఖ్యంగా తెలుగు సబ్జెక్టు బోధనకు టీచర్లు లేకపోవడంతో, విద్యార్థులు పాఠ్యాంశాలను అర్థం చేసుకోలేక, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేక సతమతమవుతున్నారు. బోధన లేక విద్యా ప్రమాణాలు రోజురోజుకూ పడిపోతున్నాయి.

**సమస్యలు వస్తేనే ప్రత్యక్షం!** పాఠశాల నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ నామమాత్రంగా మారింది. ఏదైనా సంఘటన లేదా ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే ప్రజాప్రతినిధులు, అధికారులు హడావుడిగా తని ఖీలకు రావడం తప్ప, విద్యాబోధన ఎలా జరుగుతోంది? ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా? అని నిత్యం పర్యవేక్షించే నాథుడే కరువయ్యారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల గతంలో విన్నవించిన విన్న పాలు బుట్టదాఖలయ్యాయని తల్లిదండ్రులు వాపోతున్నారు.

**ప్రైవేటు వైపు విద్యార్థుల మొగ్గు** గురుకులంలో నాణ్యమైన విద్య అందక, భవిష్యత్తుపై ఆందోళన చెందు తున్న విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారు. ఆర్థిక స్తోమత లేక పోయినా, పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేసి ప్రైవేటుకు పంపాల్సి వస్తుందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

**మేల్కొనాల్సి న సమయం ఆసన్నమైంది** ప్రభుత్వం కల్పిస్తున్న ఈ వసతులను సద్వినియోగం చేసుకో వాలంటే, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించాల్సి న అవసరం ఉంది. మత్తు నిద్రను వీడి, ఏకలవ్య గురు కుల పాఠశాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని, వెంటనే తెలుగు ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు కోరుతున్నారు.

## గండికోటకు విశ్వసాహితీ పురస్కారం



**బుచ్చి జులై 5 ప్రభాతవార్త** సాహిత్యంతో సమాజాన్ని జాగృతం చేయడమే కాకుండా, అక్ష రమే ఆయుధంగా తరువాత తరానికి తెలుగు పరిమళాలు అందిస్తున్న బుచ్చిరెడ్డిపాళెం ము న్సిపాల్టీ రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠ శాల ఉపాధ్యాయులు సాహితీవేత్త, గండికోట సుధీర్‌కుమార్ విశ్వసాహితీ కవితా పురస్కారాన్ని అందుకున్నారు. నెల్లూరు దొడ్ల కౌసల్యమ్మ ప్రభు త్వ కళాశాలలో విశ్వసాహితీ కళావేదిక ఆధ్వ ర్యంలో నిర్వహించిన పినాకిని శతసాహితీ వాహి ని కార్యక్రమంలో ఆదివారం గజల్ శ్రీనివాస్ చేతులు మీదుగా ఆయన చేస్తున్న సాహితీ సేవలకు గుర్తింపుగా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేయడమే కాకుండా పిల్లలకు శతక పోటీలు నిర్వహించి బహుమతులు అందచేయడం అభినందనీయమని అన్నారు. మాతృబాషను మరవకుండా పుస్తక పఠనాన్ని వీడకండి అనే నినాదంతో నిత్యం వేలాది మంది విద్యార్థులకు నిత్య స్మరణగా మార్చారన్నారు. ఈకార్యక్రమంలో విశ్వ సాహితీ కళావేదిక జాతీయ అద్యక్షురాలు కొల్లిరమావతి, జిల్లా అద్యక్షులు వన్నం బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బాల వీరాంజనేయస్వామి ఎమ్మెల్యేతో బేటి



**కావలి, జులై 5 ప్రభాతవార్త :** రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి ఆదివారం ఎమ్మెల్యే దగుమాటి వెం కటక్రిష్ణారెడ్డి కావలి పట్టణంలోని నివాసానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రికి పూల బొకే అందజేసి దుశాలవాళ్ళతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. పలు రాజకీయ అభివృద్ధి కార్యక్రమాలపై ఇరువురు నేతలు చర్చించుకోవడం జరిగింది.కావలి నియోజకవర్గంలోని సాంఘీక సంక్షేమ హాస్టల్స్ వివిధ రకాల అంశాల పై సహకరించాలని ఎమ్మెల్యే మంత్రి వీరాంజనేయ స్వామిని కోరారు.

## సర్‌ని నిర్లక్ష్యం చేయ్యేద్దు జగన్ ఒక అరాచక వాది
### రాష్ట్ర తెలుగు సంస్కృత అకాడమీ చైర్మెన్ ఆర్‌డివిల్సన్



**కావలి, జులై 5 ప్రభాతవార్త :** స్పెసల్ ఇంటెన్సీవ్ రివిజన్(ఎస్ఐఆర్)ని నిర్లక్ష్యం చేయవద్దని మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ఇక ఎప్పటికి సిఎం కాలేదని తెలుగు సంస్కృతి అకాడమీ చైర్మెన్, బిజెపి నాయకులు అర్‌డి విల్జన్(శరత్‌చంద్ర) తెలి పారు. ఆదివారం స్థానిక విల్సన్ నివాసనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇక నుంచి ఎక్కడైనా ఒకే ప్రాంతంలో తమ ఓటు ఉంటుంది తప్పా వేరే వేరు ప్రాంతాల్లో ఇక వేయడం సాధ్య కాదు అన్నారు. కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారు ఎక్కడ తమకి ఓటు ఉండాలి అని కోరుకుంటున్నామో అక్కడ తమ ఆధార్ మార్చుకోవాలి అన్నారు. దీనికి ప్రజలందరూ సహకరించాలన్నారు. జగన్ లాంటి అరాచక వాది ఇక ఎప్పటికి సిఎం కాలే దని అన్నారు. అమరావతి రైతుల త్యాగాలు అవగాహన చేస్తూ మావిగన్ పేరుతో అరాచకానికి తెర తీశాడు అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణి ఒక కులానికి పరిమితం చేయ్యాలి అని కుట్ర చేస్తూ అరాచక శక్తులని ఎగదోస్తున్నాడు అన్నారు. రావన్, జడా శ్రావన్‌లాంటి వారిని పవన్‌కి వ్యతిరేకంగా తయారుచేస్తున్నారు అని అన్నారు. అంబటి, పెర్ని నాని లాటి వారిని కూడా తక్షణం అరెస్టు చేయాలి అన్నారు. చంద్రబాబు, లోకేష్పై బూతులు కురిపించిన కొడాలి నాని లాంటి వారి పట్ల కూడా ప్రభుత్వం కఠినంగానే వ్య వహరించాలి అన్నారు. ఇంటర్ పుస్తకాలు విద్యాసంస్థలు పైరసీ చేసి విక్రయిస్తే ఆ సంస్థలు నిర్వహించే వా రిని జైలుకు పంపుతామనన్నారు. ఆకాడమీ లక్ష్మి పార్వతి హాయంలో ఒక చీకటిపాలనగా మారిందని కేవలం కొన్ని సంస్థలకే ముద్రణాఅవకాశాలు ఇచ్చి అకాడమీకి కోట్లలో నష్టం తెచ్చిందని ఆదోక చీకటి ఒప్పందం అన్నారు. లక్ష్మీ పార్వతి హాయాంలో ఒక్క సంస్కృత పుస్తకం కూడా ప్రచురించలేదని తాను ఇప్పటికే సంస్కృతం పరిచయం చేస్తూ పుస్తకాలు ముద్రించామని తెలిపారు. తిరుపతిలో సంస్కృత అకాడమీని అభివృద్ధి చేస్తామన్నారు. టిటిడిని సంస్కృత అకాడమీకి నిధులు ఇవ్వాల్సి ందిగా చైర్మెన్ బిఆర్‌నాయుడుని కలిసి అభ్యర్థించాను అన్నారు. ఈ సమావేశంలో జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మనందం, ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్‌కుమార్, ఎంపిటిసి కుట్టుబోయిన మాదవరావు యా దవ్, పట్టణ నాయకులు నెల్లూరు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశం



**వింజమూరు, జూలై 5, ప్రభాతవార్త** వింజమూరులోని ఏల్చూరి రంగనాథం జూ నియర్ కళాశాల (వైఆర్‌జెసి) వ్యవస్థాపితమై 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థులు ఆగస్టు నెలలో జరగబోయే గోల్డెన్ జూబ్లీ వేడుకలకు సన్నా హక సమావేశం ఆదివారం స్థానిక వైఆం`జెసి కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ స మావేశంలో పూర్వ విద్యార్థుల కమిటీ అధ్య క్షులు కేవీ రమణ మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ఎలా చేయాలి, ఏ విధంగా చేయాలి అనే అంశాలపై అందరితో చర్చించి సన్నాహక ఏర్పాట్లను చేసే విధంగా సమావేశానికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరిహర ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి రామదండు కోశాధికారి సుధాకర్, ప్రిన్సిపాల్ పద్మనాభరావు, పూర్వ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సోమిరెడ్డితో ప్రభుత్వ విప్ నాయకర్ భేటీ



**నెల్లూరు, జూలై 5, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరులోని వేదాయపాళెం కార్యాల యంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే, జనసేన పార్టీ జిల్లా పరిశీలకులు బొమ్మిడి నారాయణ నాయకర్ మర్యాదపూర్వకంగా కలిసారు. బొమ్మిడి నారాయణ నాయకర్‌కు ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆత్మీయ ఆహ్వానం పలికారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు రాజకీయ అంశాలపై ఇరువురు చర్చించారు.

## నెల్లూరులో గిరిజన యానాది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం




**నెల్లూరు, జూలై 5, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు నగరంలోని పురమందిరం టౌన్ హాల్‌లో గిరిజన యానాది విద్యా చైతన్య వేదిక ఆధ్వర్యంలో గిరిజన యానాది వి ద్యా ఆణిముత్యాలకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందిస్తూ, విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచి విశిష్ట ఫలితాలు సాధించిన గిరిజన యానాది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, ప్రశం సాపత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు.

## దాతల సహకారంతో సరస్వతీ విగ్రహం ఏర్పాటు



**కలువాయి జులై 5 ప్రభాతవార్త** మండలంలోని బదెవోలు జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల నందు కలు వాయికి చెందిన కొలపర్తి సురేష్ ,రజని,కళ్యాణ్,హర్షిత, దంపతులు వారి కుటుంబ సభ్యుల సహకారంతో మూడు లక్షల రూపాయాలు విలు వైన శ్రీ సరస్వతీ దేవి విగ్రహం మం డలం నిర్మాణం నకు ఆదివారం భూ మి పూజ నిర్వహించారు.ఈ సంద ర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నఎంఇఒ –2 సద్దా జనా ర్ధన్‌రెడ్డి మాట్లాడుతు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్న దాతలకు అభినందనలు తెలి పారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్లూరు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు జి.వి రమణయ్య,నాగిరెడ్డి కృష్ణారెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ వింజం బాబురావు, కలువాయి మాజీ ఉపసర్పంచ్ అరిబోయిన సుందరయ్య, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చేజర్లలో మంత్రి ఆనం సుడిగాలి పర్యటన

### - రూ.5.50 కోట్లతో మూడు దేవాలయాల పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన



**చేజర్ల, జులై 5, ప్రభాతవార్త** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆది వారం చేజర్ల మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్ర మాలకుశ్రీకారం చుట్టారు. మండలంలోని పెరు మాళ్లపాడు, చేజర్ల, చిత్తలూరు గ్రామాల్లో మొ త్తం రూ.5.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న దేవాలయాల పునర్నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలుజరిపారు. పలుగ్రామాల్లో సిమెం ట్ రోడ్లను ప్రారంభించారు. తొలుత పెరుమాళ్ల పాడు గ్రామానికి చేరుకున్న మంత్రి ఆనంకు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తలపనేని జయంతుల నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం లభించింది. పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ, మేళతాళాలతో, పూర్ణ కుంభ స్వాగతంతో మంత్రిని శాలువాలతో సన్మానించి పూల బొకేతో ఆహ్వానించారు. అనంతరం వేదపం డితుల మంత్రోచ్ఛరణల నడుమ రూ.1.50 కోట్ల వ్యయంతో పునర్నిర్మించనున్న చారిత్రాత్మక నాగేశ్వర స్వామి ఆలయానికి మంత్రి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం చేజర్లకు చేరుకున్న మంత్రి రూ.2కోట్ల వ్యయంతో చేపట్టనున్న శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదే సందర్భంగా గ్రామం లో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అలాగే చిత్తలూరు గ్రామంలో రూ.2కోట్లతో చేపట్టనున్న చెన్నకేశవస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం అక్కడ నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో అమర్, తహసీ ల్దార్ మస్తానయ్య, సంఘం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులురెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు షేక్ సిరాజుద్దిన్, తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నలూరు శ్రీనివాసులు నాయుడు, రావి పెంచల రెడ్డి, కొమ్మి సిద్దులు నాయుడు, అచ్చాల నారాయణరెడ్డి, బూదల్ల వీర రాఘవరెడ్డి, మోదేపల్లి పెంచలనాయుడు, కొమ్మి రమేష్ నాయుడు, గోనుగుంట రాంబాబు, చీర్ల వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ నాయకుడు సోమవరపు హజ రత్తయ్య, పోతిగుంట వెంకటేశ్వర్లు నాయుడు, ఆదినారాయణ, పోకంటి శ్రీహరి నాయుడు, తలపన్నేని పెం చలయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవతా సంస్థ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే



**గూడూరు, జూలై 5, ప్రభాతవార్త** ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు గూ డూరు మానవతా సంస్థ నిర్వహించడం అబి నందనీయమని సంస్థకు మా వంతు సహకా రంఎప్పుడూ అందిస్తామని గూడూరుని యోజ కవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొ న్నారు. ఆదివారం గూడూరు పట్టణంలో మా నవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన ఏడు ఫ్రీజర్ బాక్స్‌లను ఎమ్మె ల్యే పాశిం సునీల్ కుమార్ ప్రారంభించారు. సంస్థ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మా ట్లాడుతూ నేడు ఎవరైనా చనిపోతే మృతదేహాన్ని ఎక్కువ సమయం ఉంచేందుకు ఫ్రీజర్ బాక్సులు ఎంతో అవసరమని మా తండ్రి పేరు మీద గూడూరు ప్రభుత్వ హాస్పిటల్‌కి బాక్సులు అందించామని తెలిపారు .మానవతా సంస్థ ఒకేసారి ఏడు బాక్సులను ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. గూడూరు పట్టణం దాతలకు మారుపేరని ప్రజలకు అవసరమైనప్పుడు ఫ్రీజర్ బాక్స్‌ను ఉప యోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దశరథరామిరెడ్డి, బాలకృష్ణం రాజు, సోమిశెట్టి చెంచు రామయ్య, అబ్దుల్ రహీం, వాసు గౌడ్, నాగసూరు గోపాలరావు, బిల్లు చెంచురామయ్య, జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌పై తహసీల్దార్ ప్రత్యేక దృష్టి



**కోవూరు, జూలై 5 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య ఆదివారం నిశితంగా పరిశీలిం చా రు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ప్ర స్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంపై సంబంధిత బీఎల్‌వోలు నిర్లక్ష్యం చూపకుండా సకాలంలో ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయా లన్నారు. మృతుల ఓటర్లకు సంబంధించి ఇం ట్లో వారి వద్ద తప్పనిసరిగా ప్రత్యేక ప్రొఫార్మాలో తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మండ లంలోని పలు పోలింగ్ కేంద్రాలను నిశితంగా పరిశీలించి బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, ఏఎస్‌వో రామ్మోహన్, తదితరులు ఉన్నారు.

## నెల్లూరు విపిఆర్ కన్వెన్షన్ లో ఘనంగా వెంకయ్య నాయకుడు పుస్తక పరిచయ కార్యక్రమం

### పాల్గొన్న మంత్రులు నారాయణ,ఆనం,ఎంపీలు మాగుంట,వేమిరెడ్డి,ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ,మంత్రి నారాయణ




**నెల్లూరు,జూలై 5, ప్రభాతవార్త – వైద్యం** వెంకయ్యనాయుడు గురించి ఎంత చెప్పి నా కొంతతక్కువే రెండు సార్లు కేంద్రమం త్రిగా కీలక శాఖల్లో పనిచేశారు ఎన్నో స మస్కరణలు చేశారు ఆయనకున్న అపార అనుభవంతో రాజ్యసభలో ఎన్నో కీలక బిల్లులు పాస్ చేయించారు.అమృత్ 0.1 పథకాన్ని ఆయన ప్రారంభించారు అది ఇప్పటికీ కొనసాగుతోంది అమృత్ 2.0 ద్వారా రెండేళ్లలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కులాయి కనెక్షన్ ఇస్తాము స్వచ్ఛభారత్ కార్యక్రమానికి విస్తృత ప్రచా రం కల్పించిన వ్యక్తి వెంకయ్య నాయుడు నాఅభ్యర్థన తో ఆంధ్రప్రదేశ్‌కి 7 లక్షల టిడ్కోఇళ్లు కేటా యించిన గొప్ప నేత నెల్లూరు సైతం నా నెల్లూరు కోసం అనే డాక్యుమెంట్ చేయించారు నెల్లూరు అభివృద్ధికి నెల్లూరు నెస్ట్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు అదే స్ఫూర్తితో ఈరోజు నేను నెల్లూరు అభివృద్ధికి కృషిచే స్తున్నాను ఆయన నుంచి నేను ఎన్నో నేర్చుకున్నాను క్రమశిక్షణ,నిబద్ధతకు మరో పేరే వెంకయ్య నాయుడు ఆయన జీవిత చరిత్ర పై రచించిన ప్రతీ ఒక్కరూ చదవాలి

## మంత్రిని సత్కరించిన టిడిపి నేత వల్లేరి కిరణ్‌కుమార్



**కావలి, జులై 5 ప్రభాతవార్త :** రాష్ట్ర సాం ఘీక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి ఆదివారం కావలి పట్ట ణంలోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహన్ని పరిశీలించేందుకు ఆదివారం విచ్చే సిన సందర్బంబగా స్తానిక ఎమ్మెల్యే దగు మాటి వెంకటక్రిష్ణారెడ్డి నివాసానికి విచ్చేయ డం జరిగింది. ఈ సందర్భంగా కావలి పట్టణ 10వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ పట్టణ 2వ కోక్లస్టర్ కో–ఇన్‌చార్జ్ వల్లేరి వెంకట కిరణ్‌కుమార్ ఎమ్మెల్యే సమక్షంలో మంత్రికి పూలబొకే అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభిమానాన్ని చాటుకొన్నారు.

## నివాసాలు లేక చల్లా యానాది కుటుంబాల అవస్థలు



**తోటపల్లి గూడూరు, జూలై 5, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలోని తోట పల్లి గూడూరు మండలం వెంకన్నపాలెం గ్రా మంలో నివసిస్తున్న చల్లా యానాది గిరిజనులకు చెందిన సుమారు 25 కుటుంబాలు సొంత ని వాసాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నా యి. శాశ్వత గృహాలు లేక ఎన్నో ఏళ్లుగా కష్టాల్లో జీవనం సాగిస్తున్నామని వారు వాపోతున్నారు. గ్రామంలోనే నివసిస్తున్నప్పటికీ ఇప్పటికీ తమకు ఇళ్ల సౌకర్యం కల్పించలేదని, వర్షాకాలంలో మరిం త ఇబ్బందులు పడుతున్నామని గిరిజన కుటుం బాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నాయి. గిరిజనుల పట్ల శాసనసభ్యులు ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొంటూ, తమ పరిస్థితిని గుర్తించి ప్రభుత్వం ద్వారా నివాస గృహాలు మంజూరు చేసి ఆదుకోవాలని చల్లా యానాది కుటుంబాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

6CTR 5:6CTR 5.qxd 7/5/2026 11:06 PM Page 1



# నానిపై దుష్ప్రచారం.. రాజకీయ కుట్ర: టీడీపీ నేతల మండిపాటు




**తిరుపతి రూరల్, జూలై 5 ప్రభాతవార్త :**
చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిపై కొన్ని పత్రికలు, యూట్యూబ్ ఛానళ్లలో వెలువడుతున్న కథనాలు పూర్తిగా అవాస్తవమని తిరుపతి రూరల్ టీడీపీ అధ్యక్షుడు ఏ ఈశ్వర్ రెడ్డి ఖండించారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న నాని మీద ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా బద్నాం చేసే కుట్ర పన్నుతున్నాయని వారు ఆరోపించారు. నాని చెవిరెడ్డి తరహా నీచ రాజకీయాలకు పాల్పడే వ్యక్తి కాదని స్పష్టం చేసిన నేతలు, ఆయనను రౌడీగా చిత్రీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికు అనుబంధంగా ఉన్న పే ఛానళ్ల ద్వారా దుష్ప్రచారం జరుగుతోందని తీవ్రంగా విమర్శించారు. గుర్రప్పనాయుడిపై రెక్కీ జరిగిందనే ప్రచారం పూర్తిగా దురుద్దేశపూర్వకమని పేర్కొన్న వారు, ఆయనకు ప్రాణహాని ఉండొచ్చనే అనుమానంతో ముందస్తుగా పోలీసులను అప్రమత్తం చేశామని తెలిపారు. గుర్రప్పనాయుడికి తగిన భద్రత కల్పించాలని డీఎస్పీని కోరినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ఏవైనా ఘటనలు జరిగితే నానిపై నెపం మోపే కుట్ర జరుగుతోందని అనుమానం వ్యక్తం చేసిన నేతలు, ఈ నేపథ్యంలో ఫేక్ న్యూస్‌పై సమగ్ర విచారణ చేపట్టాలని పోలీసు అధికారులను కోరారు. అసత్య ప్రచారంతో రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు భారీ మెజారిటీతో నానిని గెలిపించి ఆయనపై ఉన్న విశ్వాసాన్ని చాటారని, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రత్యర్థులు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. అవిలాల భూముల అంశంపైనా కావాలనే అపోహలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. వైసీపీ కార్యకర్తలు వాస్తవాలను తెలుసుకుని స్పందించాలని సూచించిన టీడీపీ నేతలు, కార్యకర్తలను బలి చేసే రాజకీయాలకు స్వస్తి పలకాలన్నారు. ప్రతిపక్షం ప్రశ్నిస్తే సమాధానం చెప్పేందుకు సిద్ధమని, కానీ అసత్య ప్రచారాన్ని మాత్రం సహించబోమని హెచ్చరించారు. అవసరమైతే వైసీపీ నేతలకు కూడా ప్రభుత్వం భద్రత కల్పించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొంటూ, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుచానూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ మోనిక మునిశేఖర్, టిడిపి నాయకులు కత్తి సుధాకర్ సాంబయ్య భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తిరుపతి డివిజన్

## జేబీ శ్రీనివాస్‌ని కలసిన టీడీపీ నాయకులు



**నాగలాపురం, జూలై 5 ప్రభాతవార్త:**
జేబీ శ్రీనివాస్‌ను స్థానిక నాగలా పురం, పిచ్చాటూరు మండల నాయ కులు ఆదివారం తిరుపతిలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలి శారు. తిరుపతి నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా జేబీ శ్రీనివాస్‌కు గజమాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జయచంద్రనాయుడు, చిన్నా, ఎం.డి.కుమార్, సి.ఆర్.రవి, రమేష్, కో-క్లస్టర్ గోవర్ధన్ పాల్గొన్నారు.

## ఎటు చూసినా జనమే: శివనామస్మరణే



**శ్రీకాళహస్తి,జూలై 5 ప్రభాతవార్త**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వారాంతపూ రద్దీ చోటు చేసుకుంది. శనివారం రాత్రి నుంచి స్వామి అమ్మవార్ల దర్శనానికి ఇక్కడ నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులతోపాటు విఐపిలు క్యూకట్టారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ విపుల్‌యం పంచోలి కుటుంబసభ్యులతో కలసి రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా విజయవాడకు చెందిన అమరేశ్వరరావు అమ్మవారికి రూ.6.05లక్షల విలువ కల్గిన బంగారు ఆభరణాలను అందించారు. ఆదివారం సాయంత్రం రాహుకాల సమయంలో భక్తులు పూజల కోసం క్యూకట్టారు. ఇక ఉదయం నుంచి రద్దీ దృష్ట్యా ఆలయ ఇఓ వెంకటేశు, ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు వవెంకటస్వామి, హరియాదవ్, పర్యవేక్షకుడు నాగభూషణం యాదవ్‌లు ఇక్కడ పర్యవేక్షించారు. వచ్చిన భక్తులు ఇబ్బందులుపడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే వారి చర్యలు దళారులను ఏ మాత్రం కట్టడి చేయలేక పోయాయి. దాంతో క్యూలైన్లలో ఉన్న భక్తులు రాజమార్గం గుండా దళారులు పార్టీలను తీసుకెళుతుంటే అసహనం వ్యక్తం చేసారు. అయితే గేట్ల వద్ద ఉన్న సిబ్బంది మాత్రం ఏ మాత్రం స్పందించలేదు. దళారులకు ఏదో ఒక రాజకీయ పార్టీ అండ ఉ ండటంతో సిబ్బందిని దళారులు భయభ్రాంతుల్ని చేస్తున్నారు. అధికారికంగా అధికారులు అండించిన సమాచారం మేరకు ఆదివారం సాయంత్రానికి 35వేల మంది దర్శించుకున్నారు. కాగా సుమారు 6వేలు రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి దర్శనం చేసుకున్న భక్తులు దర్శించుకున్నారు.

## హజ్ ప్రతి ఒక్కరి జీవితాల్లో పరివర్తన తెస్తుంది!

### అర్హత ఉన్న వారు హజ్ చేయాలి!!



**తొట్టంబేడు,జూలై 5 ప్రభాతవార్త**
'ముస్లింలు 40రోజుల పాటు నిర్వహించే ' హజ్ యాత్ర' మనిషిలో పరివర్తన తెస్తుందని హాజీ,ముఫ్తి నయిం సాహెబ్ అన్నారు. ఆదివారం ఆయన హజ్ యాత్ర ముగించుకొని వచ్చిన సందర్భంగా రామచంద్రాపురంలోని జామియా దారుల్ ఉలమ్ మహమ్మదీయ మదరసాలో 'దువా' ఏర్పాటు చేసారు. మదరసా నిర్వాహకులు హాఫీజే ఖుర్ ఆన్ మౌలాన నసీం అఖ్తర్ సారథ్యంలో కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తికి సంబంధించి పలువురు ముస్లింలు దువాకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఫ్తి నయిం సాహెబ్ సందేశం ఇస్తూ పవిత్ర మక్కా,మదీనా దర్శనం మనిషిలో మార్పు తెస్తుందన్నారు. ఒక సారి పవిత్రమైన ఇక్కడ ప్రార్థనలుజరిపితే మనిషిలోని కల్మషాలు పరిశుద్ధమౌతాయన్నారు. మనిషి జీవితంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరు హాజ్‌యాత్ర చేయాలన్నారు. అల్లాహ్‌పేరు మీద జరిపే హాజ్ యాత్ర మ నిషిలో మార్పుతో పాటు ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేస్తుందన్నారు. హజ్‌యాత్ర చేసి వచ్చిన వారు తల్లి కడుపు నుంచి అప్పుడే పుట్టిన బిడ్డలతో సమానమని సత్కార్యాలు,సన్మార్గంలో నడుచుట అలవాటు చేసుకుంటారన్నారు. మన జీవిత రహస్యాన్ని తెలిపే ఒకే ఒక మార్గం ఉమ్రా హజ్‌యాత్రలని నయిం సాహెబ్ వివరించారు. ఈ సందర్భంగా సమాజం చల్లగా ఉండాలని ప్రజలు సుఖశాంతులతో తులతూగాలని దువా( ప్రార్థన ) చేసారు.

## కైలాసగిరి కాలనీలో కార్డన్ సెర్చ్..




**తొట్టంబేడు, జూలై 5 ప్రభాతవార్త**
వివాదాలకు కేంద్రంగా మారి ఇప్పటికే పలుమార్లు గంజాయి బ్యాచ్‌లను అదుపులో తీసుకున్న సంఘటనలున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు పక్కాగా ఇక్కడ పర్యవేక్షిస్తున్నారు. పట్టణ పొలిమేరల్లోని కైలాసగిరి, రాజీవ్‌నగర్‌లో దృష్టి సారించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు పకడ్బందిగా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి డీఎస్పీ కె. నరసింహమూర్తి ఆధ్వర్యంలో పట్టణంలోని కైలాసగిరి కాలనీలో ఆదివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని ..10 మోటార్ సైకిళ్లను.. పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను విచారించి, వాహనాల రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి టౌన్ సీఐ ..కె. నాగరాజు.. మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ, దొంగతనాలు, ఇతర నేరాల నియంత్రణలో భాగంగా ప్రతి వారం ఇలాంటి కార్డన్ సెర్చ్‌లు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు అందరూ తమ వాహనాలకు సంబంధించిన పత్రాలు సరిగ్గా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంధాలయ చైర్మెన్‌ను సత్కారం



**ఏర్పేడు, జూలై 5 ప్రభాతవార్త**
ఏర్పేడు మండలం కోబాక వద్ద ఆరోహణ డెవలపర్స్ నిర్వాహకులు ఆదివారం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రెడ్డివారి గురువారెడ్డిని సత్కరించారు. నూతన వెంచర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్, నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రెడ్డి వారి గురవారెడ్డి హాజరై ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గురవారెడ్డి మాట్లాడుతూ ఆరోహణ డెవలపర్స్ డైరెక్టర్లు ముని రామయ్య, అర్జున్ లను అభినందించారు. "రియల్ ఎస్టేట్ వ్యాపారం మరింత అభివృద్ధి చెంది, ఆరోహణ డెవలపర్స్ కు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు రావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా నన్నారు . నాణ్యతతో కూడిన లేఔట్లు వేసి ప్రజల నమ్మకాన్ని పొందండి" అని సూచించారు. అనంతరం ఆరోహణ డెవలపర్స్ డైరెక్టర్లు ముని రామయ్య, అర్జున్ లు చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లవరం అవినీతి వ్యవహారం.. డిపిఓ స్పందన ఎక్కడ?....



### మాజీ సర్పంచ్‌పై చర్యలకు మనోహర్ చౌదరి డిమాండ్....

**తిరుపతి రూరల్, జూలై 5 ప్రభాత వార్త**
మల్లవరం గ్రామపంచాయతీలో జరిగిన కోట్ల రూపాయల అవినీతి వ్యవహారంపై అధికారుల నిరక్ష్యంపై టిడిపి జిల్లా పార్టీ కార్యదర్శి మనోహర్ చౌదరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిగురువాడ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్‌పై అమలు చేసిన రికవరీ చర్యలను మల్లవరం మాజీ సర్పంచ్‌పైనా అమలు చేయాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మల్లవరం గ్రామపంచాయతీలో దాదాపు రూ.1.5 కోట్ల అవినీతి జరిగిందని, దీనిపై డిఎల్పిఓ విచారణలో స్పష్టమైన నివేదిక సమర్పించినప్పటికీ డిపిఓ సహా జిల్లా అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో మాజీ సర్పంచ్‌కు చెక్ పవర్ రద్దు చేసినా, దుర్వినియోగమైన నిధుల రికవరీ విషయంలో మాత్రం అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిగురువాడ మాజీ సర్పంచ్‌పై తీసుకున్న చర్యల మాదిరిగానే, మల్లవరం మాజీ సర్పంచ్ మొక్కల భారతిపై కూడా ఆర్ఆర్ చట్టం ప్రకారం నిధులను వసూలు చేయాలని ఆయన కోరారు. పంచాయతీ నిధుల దుర్వినియోగంపై అధికారుల నిరక్ష్యం అనుమానాలకు తావిస్తున్నదని పేర్కొన్నారు. ఇప్పటికైనా డిపిఓ స్పందించి, చట్టప్రకారం దుర్వినియోగమైన నిధులను వెంటనే రికవరీ చేయాలని మనోహర్ చౌదరి డిమాండ్ చేశారు.

## తిరుపతి రుయాలో చంద్రికకు వైద్య పరీక్షలు

### - మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఉత్తమ చికిత్స

**తిరుపతి హెల్త్, జూలై 5, ప్రభాతవార్త**



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు అరుదైన వ్యాధితో బాధపడుతోన్న అన్నమయ్య జిల్లాకు చెందిన చిన్నారి చంద్రిక (6)ను ఆదివారం తిరుపతి రుయాలో చేర్పించారు. మొలకలచెరువుకు చెందిన చంద్రిక చర్మ సంబంధ అరుదైన వ్యాధితో బాధపడుతుండడం గురించి తెలిసిన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి సత్యకుమార్ జారీచేసిన ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి లక్ష్మీనరసయ్య నేతృత్వంలో వైద్య బృందం శనివారం నేరుగా ఇంటికి వెళ్లి బాలికను పరీక్షించింది. జీరో డెర్మా పిగ్మెంటోసమ్ అనేది సూర్యరశ్మిలోని అతినీలలోహిత కిరణాలకు తీవ్రంగా స్పందించే ఒక అరుదైన జన్యుపరమైన చర్మ వ్యాధితో చంద్రిక బాధపడుతోన్నట్లు వైద్యులు గుర్తించారు. బాలికను వెంటనే రుయాలో చేర్పించి, ఉత్తమ వైద్య సేవలు అందించాలని మంత్రి సత్యకుమార్ జారీచేసిన ఆదేశాల మేరకు అధికారులు ఆదివారం చంద్రికను రుయాలోని పిల్లల విభాగంలో చేర్పించారు. అన్నమయ్య జిల్లా మొలకల చెరువు నుంచి ప్రత్యేక అంబులెన్స్ ద్వారా బాలికను తిరుపతి తీసుకొచ్చారు. ముఖ్యంగా కంటి దగ్గర ఉన్న వాపు ప్రభావాన్ని గురించి తెలుసుకునేందుకు బయాప్సీ చేయాలని వైద్యులు తెలిపారు. చర్మవ్యాధులు, ఆంకాలజిస్టు వైద్యులు కూడా బాలికను పరీక్షిస్తున్నారు. బయాప్సీ నివేదిక అనుసరించి కంటి దగ్గర ఉన్న వాపునకు చికిత్స అందించనున్నారు. జీరో డెర్మా పిగ్మెంటోసమ్ రోగులు ఎండలో ఉంటే చర్మంపై బొబ్బలు ఏర్పడతాయి. ముఖం, చేతులపై చిన్నచిన్న నల్లటిమచ్చలు రావడం, చర్మం పొడిగా, పలుచగా మారడం జరుగుతోంది. కళ్ళు ఎర్రబడటం, కాంతిని చూడలేకపోవడం, కంటి శుక్లం ఏర్పడే అవకాశం ఉంది. చంద్రిక కుటుంబంలో ఈ వ్యాధి వారసత్వంగా వస్తోంది.

## పరశురామేశ్వరుని సన్నిధిలో జిల్లా అటవీ అధికారి

**ఏర్పేడు,జూలై 5 ప్రభాతవార్త**




ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన అనందవల్లి సమేత పరశురామేశ్వరుని ఆదివారం జిల్లా అటవీశాఖాధికారి దర్శించుకున్నారు. వారు ఆలయానికి రాగా ప్రధాన ద్వారం వద్ద చైర్మెన్ బత్తల గిరినాయుడు,ఆలయ ఇఓ మునిశేఖర్, వేదపండితులు వంశీశర్మలుస్వాగతం పలికారు. ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి పెరిగింది. కుంబాభిషేకం తరువాత ఓ వైపు భక్తులు మరో వైపు అతిధులతో ఆలయం కళ కళ లాడుతుంది. ఆదివారం జిల్లా అ టవీ అధికారి వి.సాయిబాబా, కర్నూల్ జిల్లా అటవీశాఖాధికారి పి.శ్యామల కుటుంబసభ్యులతో హాజరయ్యారు. వారికి ఆలయ ప్రాశస్త్యం గురించి చైర్మెన్ గిరినాయుడు వివరించారు. భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ఆలయానికి సంబంధించిన సమాచారం బుక్‌లెట్‌ను అందించారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదలతో పాటు ఆశీర్వచనాలు అందిం చారు.

## గుంట కింద పల్లి జాతరలో సిపాయి

**శ్రీకాళహస్తిరూరల్,జూలై 5 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి మండలంలో వేసవి కాలం గంగమ్మ జాతరలు, పొంగళ్ళు, కొలుపులు నిర్వహిస్తున్నారు. తిరుపతి జాతర తరువాత గ్రామాల్లో భారీ ఎత్తున జాతర సంబరాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తికి సమీపంలోని గుంట కింద పల్లి గ్రామంలో అమ్మవారి జాతర సంబరాలకు ముఖ్యఅతిధిగా రష్ అధినేత ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలు, గ్రామ పండగలు మన సంప్రదాయాలను భావి తరాలకు అందించే కారకాలు అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ధార్మికతకు నిలయంగా ఉందన్నారు. ఇక్కడ ప్రతి గ్రామంలో శాంతి సౌఖ్యాలతో తులతూగుతున్నారరన్నారు. ఇలాంటి నియోజకవర్గం మరొకటి లేదంటే అతిశయోక్తి కాదేమో అన్నారు. ఎన్నో చారిత్రక దేవాలయాలతో పాటు గ్రామాల్లో నిత్యం పూజలతో పునీతమౌతున్నాన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు జరిపించారు. సారెను అందించారు. ఆయనకు శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెటింగ్ కమిటి చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డితో పాటు గ్రామస్తులు స్వాగతం పలికారు.

## గ్రామదేవత అంజేరమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**నారాయణవనం, జూలై 4 ప్రభాతవార్త :**



నగరి నియోజకవర్గం వడమాలపేట మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన గ్రామదేవత శ్రీ అంజేమ్మ అమ్మవారిని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయన పేరుతో అర్చన చేసిన తర్వాత అమ్మవారి దర్శనం అనంతరం ప్రసాదాన్ని అందించారు. అనంతరం దుశ్శాలువతో సత్కరించారు. అంజేరమ్మ తల్లిని దర్శించుకోవడం సంతోషంగా వుందన్నారు.

## సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంకు పోటాపోటీగా సన్మానాలు...!

### విభేదాలను వీడి ఐక్యమత్యంతో టిడిపిని బలోపేతం చేద్దాం

### సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడి



**నారాయణవనం, జూలై 5 ప్రభాతవార్త :**
సత్యవేడు తెలుగుదేశం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను గత రెండు రోజులుగా నియోజకవర్గానికి చెందిన పలువురు టిడిపి అగ్రనేతలు ఆయన స్వగృహం పుత్తూరుకి పోటాపోటీగా తరలి వచ్చి ఘనంగా సత్కరిస్తున్నారు. నాలుగురోజుల క్రితం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎమ్మెల్యేపై వున్న సస్పెండ్‌ను త్వరలో తొలగిస్తారనే సంక్షేతం రావడంతో దావణంలా వ్యాప్తి చెందింది. దీంతో కెవిబిపురం, పిచ్చాటూరు, నారాయణవనం, నాగలాపురం, పిచ్చాటూరు, వరదయ్యపాలెం బుచ్చినాయుడుకండ్రిగ మండలాలకు పలువురు టిడిపి నేతలు ఎమ్మెల్యేను పూలమాలలు వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అగ్రనేతలు రామాంజలునాయుడు, గోపినాద్‌రెడ్డి, యాచంద్ర నాయుడు, అవసరం సురేష్‌రెడ్డి, సుబ్రమణ్యం, జయరామిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఇలంగోవరెడ్డి, పద్దురాజు, ఎస్ఎం సురేష్, మాణిక్యంరెడ్డి, అచ్చుకట్ల హరి, నగ్రవుల కందస్వామినాయుడు, విజయచంద్రనాయుడు, ఆరుముగం, మునస్వామి, సొరకాయులు, తుంబూరు రాజశేఖర్‌యాదవ్, సామా.సుబ్రమణ్యం, నరేష్‌ఆచ్చారి, బాల మురుగన్, గోవిందశెట్టి, ఊరప్ప, టి సుబ్రమణ్యం, బిఎం నరేష్, రమేష్, నాగయ్య, హరి. బాబు, చీరాలయ్య,రాజేష్,శంకరయ్య,ఇంకాటిడిపినాయకులు,కార్యకర్తలుఅభిమానులుభారీస్థాయిలో పాల్గొన్నారు.

## పలు సమస్యలపై కలెక్టర్‌కి ఎమ్మెల్యే వినతి



**నారాయణవనం, జూలై 5 ప్రభాతవార్త**
సత్యవేడు నియోజకవర్గంలో దీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న పలు సమస్యలపై సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కలెక్టర్ క్యాం పు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. ఎమ్మెల్యే ఇచ్చిన వినతిపత్రం మేరకు తప్పక పరిశీలించి న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ఎస్ వేంకటేశ్వర్‌ను ఎమ్మెల్యే దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.

## ఇళ్ళత్తూరు పంచాయతీకి 24 అవర్స్ త్రీఫేస్ కరెంటు సప్లయ్



**విజయపురం, జూలై 5 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఇళ్ళత్తూరు గ్రామ పంచాయతీకి త్రీఫేస్ కరెంటు సరఫరాకు ఆదివారం ట్రాన్స్‌ఫార్మర్‌కు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిభాస్కర్‌రాజు మాట్లాడుతూ గ్రామానికి నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి చేసిన నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌కు, సంబంధిత ట్రాన్స్‌కో అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

## సామాజిక సేవలే ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తల కర్తవ్యం

### శ్రీకాళహస్తిలో గురుపూజోత్సవం

**శ్రీకాళహస్తి, జూలై 5 ప్రభాతవార్త**
పట్టణంలోని సరస్వతి ఆడిటోరియంలో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ఆధ్వర్యంలో గురుపూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఆంధ్ర ప్రాంత ప్రచారక్ విజయాదిత్య, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, శ్రీకాళహస్తికి చెందిన పివిఆర్ అధినేత జనార్ధన్‌రావు జెపవార్‌లే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ నేడు భారతదేశం ప్రపంచ దేశాలతో అక్షరాస్యత అభివృద్ధిలో పోటీపడుతుందన్నారు. ఎంతో మంది మేధావులను ప్రపంచ దేశాలకు భారతదేశం పరిచయం చేసిందన్నారు. స్వాతంత్ర్యం సందర్భంగా మన దేశంలో 12శాతంగా వున్న అక్షరాస్యత నేడు 78శాతంకు పెరిగిందన్నారు. యోగ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. సనాతన ధర్మాలకు భారతదేశం యొక్క ఆస్తి చెప్పడానికి గర్వంగా వుందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రపం దేశాలు అనుసరిస్తున్నాయంటే అతిశయోక్తి కాదన్నారు. సామాజిక సేవలే ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తల కర్తవ్యమన్నారు. సామాజిక సేవలు వారానికి 4 రోజులు లక్ష్యంగా చేసుకొని ఆర్‌ఎస్‌ఎస్ ముందుకెళ్తుందన్నారు. రామకృష్ణ పరమహంస,వివేకానంద వంటి నాయకులు పుట్టిన దేశం భారతదేశమన్నారు. క్రమశిక్షణ, నిబద్ధత కల్గిన ఆర్‌ఎస్‌ఎస్ మరెంతో ముందుకెళ్తుందన్నారు. అఖండ భారతదేశాన్ని ప్రధాని రక్షిస్తున్నారన్నారు. నేడు ప్రపంచంలో నెలకొన్న సంక్షోభంలో భారతదేశంతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని, కానీ నేడు అపర చాణక్యుడుగా ప్రధాని భారతదేశాన్ని రక్షిస్తున్నారన్నారు. కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, అడ్వకేట్ పసుపులేటి పార్థసారధి, ఆంధ్ర ప్రాంత ప్రచారక్ విజయ ఆదిత్య, డాక్టర్ చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలపై ఫిర్యాదుల వెల్లువ



## రికార్డుల సృష్టిపై పోర్జరీ అనుమానాలు
## ఆర్కియాలజీ సిఎకి భూ యజమానుల ఫిర్యాదు
## శాఖాపరమైన చర్యలకు నేడు కలెక్టర్‌కు ఫిర్యాదు

**చంద్రగిరి, జూలై 5 ప్రభాతవార్త:**

చంద్రగిరి కోటలో ఆర్కియాలజీ విభాగం మల్టీ టాస్కింగ్ స్టాఫ్( ఎంటిఎస్)గా విధులు నిర్వహిస్తున్న సిద్దయ్య భూ కబ్జాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కోటలో విధులు నిర్వహిస్తూ మండలనేని వంశస్థుల ఆస్తులను దశల వారీగా కబ్జా చేయడంతో పాటు వాటిని తన భార్య బుద్దల లలితమ్మ పేరిట రికార్డులు సృష్టించడంలో పోర్జరీకి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. కనీసం ఎటువంటి ఆధారం లేకుండానే ఇతరుల భూములను తన భూములుగా కోటలో పనిచేసే వారికి చెప్పుకుంటూ అనుమానాలు కలగకుండా జాగ్రత్తపడుతూనే అనువంశికంగా తన భార్యకు లభించినట్లు ఆన్‌లైన్‌లో చేర్చడం వెనుక రెవెన్యూ యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరించినట్లు తెలుస్తున్నది. రెండేళ్ళ క్రితం మండలనేని సరళాభాయికి చెందిన పొలం శుభ్రం చేయడానికి ఆమె కుమారులు జెసిబితో పనులు చేస్తుండగా సిద్దయ్య అక్కడికి చేరుకుని వారిపట్ల ధౌర్జన్యంగా వ్యవహరిస్తూ పనులు ఆపాలని హుకుం జారీ చేశాడు. ఈ క్రమంలో తమ వద్ద డాక్యుమెంట్లు వున్నాయనీ, మీ దగ్గర వున్న డాక్యుమెంట్లను తీసుకురమ్మంటే మీకెందుకు చూపాలంటూ ముందు బయటకెళ్ళండి అంటూ బెరించాడు. ఇక చేసేది లేక అప్పటి విఆర్ఓ భాస్కర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించి జరుగుతున్న పరిణామాలను వివరించి పొలం దగ్గరకు వచ్చి న్యాయం చేయాలని కోరారు. దీంతో హుటాహుటిన పొలం వద్దకు చేరుకున్న విఆర్ఓ ఆన్‌లైన్ రికార్డులను పరిశీలించి ఈ పొలం సరళాభాయి పేరిట వున్నట్లు ధృవీకరించడంతో అప్పుడు సిద్దయ్య అక్కడి నుండి జారుకున్నాడు. అంటే సినీఫక్కీలో కబ్జా చేయడంపై బాగా ఆరితేరిన సిద్దయ్య కోటలో ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకుని ఎక్కడో వున్న మండలనేని వంశస్థుల ఆస్తులపై కన్నేశాడు. అప్పటి వరకు మండలనేని వారిని బ్రతిమలాడి సేద్యం చేసుకునే సిద్దయ్య బరితెగించి ఈ విధంగా భూ కబ్జాలకు పాల్పడటం, ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ బెదిరింపులకు పాల్పడటం పట్ల కోటలో పనిచేసే ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండిస్తున్నారు. మొదటి నుండి ఇతని వ్యవహారశైలిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సిద్దయ్య భూ ఆక్రమణలకు పాల్పడిన ప్రతిసారి ఇక్కడి వారు సంబంధిత భూ యజమానులకు తెలియజేస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవాల్సివున్నది. ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు, చంద్రగిరి తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలపై మరోమారు ఫిర్యాదులు చేయడానికి సిద్దమయ్యారు. ఆదివారం ఆర్కియాలజీ విభాగం సిఎ బాలకృష్ణారెడ్డికి సిద్దయ్య భూ కబ్జా దుశ్చర్యలపై ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన తహశీల్దార్‌ను సంప్రదించి సిద్దయ్య కబ్జా చేసిన భూములకు సంబంధించి పూర్తి సమాచారాన్ని తెలుసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు వెల్లడించారు. తద్వారా సిద్దయ్య కబ్జాలకు రెవెన్యూలో ఎవరు సహకరించారనే విషయాలను సైతం వెలికితీసి చర్యలు చేపట్టితమకు న్యాయం చేయాలని కోరనున్నట్లు తెలిపారు.

## పిఎసిఎస్‌లో డిజిటల్ సేవలు
### సింగిల్ విండో అధ్యక్షుడు జనార్ధన్ చౌదరి




**రామచంద్రాపురం, జూలై 5 ప్రభాతవార్త:**

రామచంద్రాపురం ప్రాథమిక వ్యవ సాయ పరపతి సంఘం (పిఎసి ఎస్)లో నిర్వహిస్తున్న డిజిటల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో అధ్య క్షుడు జనార్ధన్ చౌదరి అన్నారు. ఆదివారం సహకార వారోత్సవాలను పురస్కరించుకుని పిఎసిఎస్‌లో జరుగుతున్న సిఎస్‌సిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు చౌకగా ప్రభుత్వ సేవలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అన్ని ప్రభుత్వ సేవలను పిఎసిఎస్‌లో అందుబాటోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ రుణాలు, సేవలను నేరుగా అందుకోవడానికి బ్యాంకు ఖాతా కలిగివుండాలన్నారు. పిఎసిఎస్‌కు పక్కా భవన నిర్మాణానికి ఎంఎల్‌ఏ పులివర్తి నాని ప్రత్యేక చొరవతో డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి రూ.50లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు సబ్ డివిజనల్ అధికారి ఝాన్సీ, సబ్‌డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి నాగభూషణం, జిల్లా సహకార ఆడిటర్ బ్రహ్మానందరెడ్డి, జిల్లా సిఎస్‌సి కీర్తన, సహకార విద్యాధికారి సుధాకర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పయని, సింగిల్‌విండో డైరెక్టర్ అయ్యా చిరంజీవి, చంద్రశేఖర్, సిఈఓ కన్నయ్య,జడి జగన్, తదితరులు పాల్గొన్నారు.

## సేవా భావాన్ని అలవరుచుకోండి.!
### శ్రీబ్రహ్మర్షి గురూజీ ఆశ్రమ ప్రతినిధి చంద్ర కొఠారి



**రామచంద్రాపురం, జూలై 5 ప్రభాతవార్త:**

సేవా భావాన్ని ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని శ్రీ బ్రహ్మర్షి గురువానంద గురూజీ ఆశ్రమ ప్రతినిధి చంద్ర కొఠారి అన్నారు. ఆదివారం సి.రామాపురంలో జరుగుతున్న మహాభారత ఉత్సవాలను పురస్కరించుకుని ఆశ్రమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 రోజుల పాటు నిర్వహించే మహాభారత ఉత్సవాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి అవకాశం కల్పించిన ధర్మరాజుల ఆలయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఆశ్రమం ఆధ్వర్యంలో అనేక సేవ, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మరాజుల ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు కొట్టే నరశింహారెడ్డి, మునిరామిరెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, కార్యక్రమ నిర్వహకులు రామ్‌ప్రకాష్, విజయ్‌కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆశయ సాధనకు కృషి
### జనసేన నాయకుడు తపసి మురళి రెడ్డి



**చంద్రగిరి, జూలై 5 ప్రభాతవార్త:**

జనసేన ఆశయ సాధనకు తనవంతు కృషి చేస్తానని జనసేన సీనియర్ నాయకుడు తపసి మురళి రెడ్డి అన్నారు. స్థానిక జనసేన కార్యాలయంలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఆదివారం నిర్మాణ సారధుల సమాచార సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి జనసేన బాధ్యతలను తనకు అప్పగించాలని కోరుతూ జనసేన పరిశీలకుడు ధర్మరాజుకు మురళి రెడ్డి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.
దేశం కోసం, ధర్మ కోసం అనే లక్ష్యంతో ప్రజాసేవలో ముందుంటానని అన్నారు.

## సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా వుండాలి : ఎస్ఐ



**రామచంద్రాపురం, జూలై 5 ప్రభాతవార్త:**

సైబర్ నేరగాళ్ళ పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఎస్ఐ భక్తవత్సలం సూచించారు. ఆదివారం రామచంద్రాపురంలో సైబర్ నేరాల పట్ల అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచితుల పట్ల జాగ్రత్తగా వుండాలన్నారు. సైబర్ నేరగాళ్ళ ప్రలోబాలకు గురై మోసపోవద్దన్నారు. మీ మొబైల్ ఫోన్లకు వచ్చే అపరిచిత మెసేజ్‌లను ఓపెన్ చేయవద్దన్నారు. మీకు ఎటువంటి అనుమానాలు కలిగినా పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్ధన్ చౌదరి, టిడిపి నాయకులు జెడి జగన్, రావిళ్ళ గిరి, తదితరులు పాల్గొన్నారు.

## మెగా కార్పొరేట్ లీగ్‌లో ఎన్ఎస్‌యూ క్వార్టర్ ఫైనల్
### పంచాయతీ రాజ్ జట్టుపై సంస్కృత వర్సిటీ విజయం



**తిరుపతి విద్య, జూలై 5 ప్రభాతవార్త**

స్థానిక తారకరామ స్టేడి యంలో జరుగు తున్న మెగా కార్పొరేట్ క్రికెట్ టీ 20 లీగ్ పోటీలలో జాతీయ సంస్కృత విశ్వవిద్యా లయం (ఎన్ఎస్‌యూ) జట్టు క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆదివారం పంచాయతీ రాజ్ జట్టుతో జరిగిన హోరాహోరీ పోరులో ఎన్ఎస్‌యూ విజయం సాధించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సంస్కృత విశ్వవిద్యాలయ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 167 పరుగులు చేసింది. అనంతరం 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంచాయతీ రాజ్ జట్టు నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 157 పరుగులకే పరిమితమైంది. ఎన్ఎస్‌యూ బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో అద్భుత ప్రదర్శన కనబరిచారు.రాణించిన ప్రదీప్ కుమార్ ఎన్ఎస్‌యూ జట్టులో బ్యాటింగ్‌లో 19 పరుగులు చేయడంతో పాటు,బౌలింగ్‌లో కీలకమైన 3 వికెట్లు పడగొట్టిన ప్రదీప్ కుమార్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్(మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్) అవార్డును దక్కించుకున్నారు. కాగా, మెగా లీగ్‌లో విజయం సాధించి క్వార్టర్స్ చేరిన సంస్కృత విశ్వవిద్యాలయ జట్టును, కెప్టెన్ ఓకా సేతురామ్‌ను వర్సిటీ వైస్‌ఛాన్స్ లర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ కడియం నారాయణ రావు ఘనంగా అభినందించారు. అలాగే స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ ఎస్. దక్షిణామూర్తి, ప్రొఫెసర్ సతీషా మరియు విశ్వవిద్యాలయ యాజమాన్యం జట్టు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సి.ప్రవీణ్ కుమార్
### కూటమి ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలపై పోరాడుతాం

**తిరుపతి విద్య, జూలై 5 ప్రభాత వార్త**



ఆలిండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా తిరుపతి జిల్లా కార్యదర్శి సి.ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జూలై 1 నుండి 4వ తేదీ వరకు జరిగిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతుల ముగింపు రోజున నిర్వహించిన విస్తృత కౌన్సిల్ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితికి, సిపిఐ తిరుపతి జిల్లా సమితికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత 12 ఏళ్లుగా విద్యార్థి దశ నుంచే శ్రీకాళహస్తి నగర కార్యదర్శిగా, తిరుపతి నగర, జిల్లా స్థాయిల్లో వివిధ బాధ్యతల్లో ఉంటూ విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడానని గుర్తుచేశారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చే వరకు తమ పోరాటం ఆగదని ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనా ఇంతవరకు డిగ్రీ అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులను ఐక్యం చేస్తామని, జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ హాస్టళ్లు, జూనియర్ కళాశాలల్లో కమిటీలను బలోపేతం చేసి తిరుపతి జిల్లాకు రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రవీణ్ కుమార్ ఎన్నిక పట్ల ఏఐఎస్ఎఫ్, సిపిఐ నాయకులు, మేధావులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## సర్ సర్వే పనులను పరిశీలించిన ఈఆర్ఓ రోజ్‌మాండ్

**వరదయ్యపాలెం, జూలై 5 ప్రభాతవార్త:**




మండలంలో జరుగుతున్న సర్ సర్వే పనులను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ రోజ్ మాండ్ మేడం క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బంది పని తీరును అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ప్రజల నుండి సక్రమంగా సమా చారం సేకరించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అలాగే సర్ కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కోసం ఆటో ద్వారా ప్రచారం చేస్తున్నామని, ఈ కార్యక్రమంలో అధికారులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివరాం సుబ్బయ్య, విఆర్ఓ నాగేంద్ర ఎలక్షన్ ఆపరేటర్ ప్రవళిక, బిఎల్ఓ జమున పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థినులు అవగాహన కలిగివుండాలి.!
### సిఐ సురేష్‌కుమార్

**చంద్రగిరి, జూలై 5 ప్రభాతవార్త:**



చట్టాలపై విద్యార్థినుల అవగాహన కలిగివుండాలని సిఐ సురేష్‌కుమార్ అన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు.. మండల పరిధిలోని రామిరెడ్డి పల్లి పంచాయతీ పరిధిలోని నారాయణ బాలికల జూనియర్ కళాశాలలో ఆదివారం సిఐ సురేష్‌కుమార్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులనుద్దేశించి మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినుల భద్రత, సైబర్ నేరాల నివారణ, బాల్య వివాహాల నిర్మూలన, యువతలో చట్టాలపై అవగాహన పెంపొందించడంలో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు, బాలికలు అత్యవసర పరిస్థితుల్లో సహాయం కొరకు 112, మహిళల హెల్ప్‌లైన్ 181, సైబర్ నేరాలకు 1930 కాల్ చేయాలన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ ఫిర్యాదుకు వైబ్‌సైట్ వివరాలను తెలియజేసిన ఆయన మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి యాప్‌ను వినియోగించడంపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా నేటితరం యువతీ యువకులు సామాజిక మాధ్యమాలను విపరీతంగా వినియోగిస్తున్నారనీ, ఈ క్రమంలో అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్‌కు, లింకులు, ఓటిపిలు, బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో షేర్ చేసుకోవద్దన్నారు. కళాశాలలోని 1500 మంది విద్యార్థినులు కరతాళ ధ్వనులతో పోలీసు సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుపతి డివిజన్

## రాష్ట్ర స్థాయిలో అక్షరా జూనియర్ కళాశాల విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

**నాగలాపురం, జూలై 5 ప్రభాతవార్త:**




రాష్ట్ర స్థాయిలో కర్నూలులో ఆదివారం నిర్వహించిన హరిధన్ స్టేట్ మెరిట్ ఎక్సలెన్స్ అవార్డు కార్యక్రమంలో తిరుపతి జిల్లా నాగలాపురం మండల లోని అక్షరా జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచారు. కళాశాలకు చెందిన పి.భార్గవి, ఎస్.క్.మొహతాజ్, బ్లెస్మిత, వైశాలి రాష్ట్ర స్థాయిలో గోల్డ్‌మెడల్స్‌తో పాటు అప్రిషియేషన్ సర్టిఫికెట్లు అందుకుని కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఘన విజయం సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం అభినందించి శుభాకాంక్షలు తెలిపింది. అవార్డు గ్రహీత పి.భార్గవి మాట్లాడుతూ తమ తల్లిదండ్రులతో పాటు కళాశాల యాజమాన్యం అందించిన ప్రోత్సాహం, నాణ్యమైన బోధన, భవిష్యత్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాల వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని పేర్కొన్నారు. విజేత విద్యార్థులను ఘనంగా అభినందించి భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్, డైరెక్టర్ ఉదయకుమార్, కరస్పాండెంట్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలం లేని నిరుపేదలందరికి ఇంటి స్థలాలివ్వాలి: సీపీఐ

**పుత్తూరు రూరల్, జూలై 5 ప్రభాతవార్త:**




ఇంటి స్థలం లేని నిరుపేదలందరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పుత్తూరు డివిజన్ సమితి సమావేశం ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.చంద్రశేఖర్‌రెడ్డి, పుత్తూరు డివిజన్ కార్యదర్శి మహేష్‌లు మాట్లాడుతూ పుత్తూరు మండల పరిధిలో ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలం కేటాయించి ప్రభుత్వం ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో కుక్కలు బెడద ఎక్కువగా ఉందని, డ్రైనేజీ కాలువలు చెరువులో చికెన్ మటన్ షాపులు వ్యర్థాలు చెరువులో వేస్తున్నారని, రంగు నీళ్ల చెరువులో కలుస్తుండడంతో పక్కనే ఉన్న సాయిబాబా పురం గ్రామస్తులు దుర్వాసనతో విష జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని తెలిపారు. ఆగస్టు 6 నుంచి 15వ తేదీ వరకు పుత్తూరు డివిజన్ పరిధిలో పాదయాత్ర నిర్వహిస్తామని దాని ద్వారా ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజల పక్షాన సీపీఐ పార్టీ నిలబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు చంద్రబాబు, గోపి, రవి, గోవిందు, అనుబాబు, నవీన్, కిషోర్, విజయ్, దిలీప్, కృష్ణారెడ్డి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ఆర్డీవో సమీక్ష

**విజయపురం, జూలై 5 ప్రభాతవార్త:**



కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా సమగ్ర సవరణపై ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మల్లదలంలోని ఆలపాకం సచివాలయంలో నగరి రెవెన్యూ డివిజనల్ అధికారి డా. అనుపమ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత బీఎల్‌వోలకు తగిన సలహాలు, సూచనలను అందించారు. ప్రతి ఒక్క అర్హుడు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటర్ల జాబితా సవరణలో ఏదేని సందేహాలు తలెత్తినప్పుడు మండల పరిధిలోని ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారుల దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఆర్డీవోతో పాటు మండల ఎన్నికల అధికారి, తహసీల్దార్ మునిశైలజ, డిప్యూటీ తహసీల్దార్ అశోక్, బీఎల్‌వోలు, బీఎల్ఏలు, గ్రామాల్లోని పలువురు ఓటర్లు ఉన్నారు.

## ఏపీ బార్ కౌన్సిల్‌లో ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ విధానం అమలు

**తిరుపతి(లీగల్), జూలై 5 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ న్యాయవాదుల ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను మరింత పారదర్శకంగా సులభతరం చేయడానికి ఆన్‌లైన్ స్లాట్‌బుకింగ్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు బార్ కౌన్సిల్ శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 6వ తేదీ నుంచి అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకుని,బుక్ చేసిన తేదీ, సమయానికి అవసరమైన పత్రాలతో బార్ కౌన్సిల్ కార్యాలయానికి హాజరు కావాల్సి ఉంటుంది. స్లాట్‌బుకింగ్ లేకుండా ఎన్‌రోల్‌మెంట్ దరఖాస్తులు స్వీకరించబోమని స్పష్టం చేసింది. ప్రతి సోమవారం, మంగళవారం రోజుల్లో మాత్రమే ఎన్‌రోల్‌మెంట్ దరఖాస్తులను స్వీకరిస్తారని, రోజుకు 150 మంది అభ్యర్థులకు మాత్రమే స్లాట్లు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. ఈ అవకాశాన్ని పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి బార్ అసోసియేషన్ కార్యదర్శి విద్యానాథ్ రెడ్డి కోరారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి కార్పొరేషన్, జూన్ 13, ప్రభాతవార్త**

ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూలై 6వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 08772227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని ప్రజలకు కమిషనర్ తెలియజేశారు.

## ఆధ్యాత్మిక పరిరక్షణలో భాగస్వాములు కావాలి
### – ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్

**తిరుమల,జులై 5ప్రభాతవార్తప్రతినిధి:**



తిరుమల ప్రపంచ ప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమని, ఇక్కడ విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ తమ ప్రవర్తన, సేవా దృక్పథం ద్వారా భక్తులకు ఆదర్శంగా నిలవాలని ట్రాఫిక్ సిఐ పి.హరిప్రసాద్ సూచిం చారు. తిరుమల ఆధ్యాత్మిక సంప్రదాయాలను ప్రతిబింబించేలా టాక్సీ డ్రైవర్లు స్వచ్ఛందంగా వైష్ణవ నామాలను ధరించి క్షేత్ర పవిత్రతను గౌరవించాలని కోరారు. భక్తులతో ఎల్లప్పుడూ మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అధిక చార్జీలు వసూలు చేయకుండా పారదర్శకంగా, సేవాభావంతో విధులు నిర్వహించాలని అధికారులు సూచించారు. తిరుమలకు విచ్చేసే ప్రతి భక్తుడికి సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడం ప్రతి టాక్సీ డ్రైవర్ సామాజిక బాధ్యత అని సిఐ తెలిపారు.ఆదివారం సాయంత్రం తిరుమలలో ట్యాక్సీడ్రైవర్లు, యజమానులతో సమావేశం నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుమలలో భక్తులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు క్షేత్ర పవిత్రత, ఆధ్యాత్మిక వాతావరణాన్ని పరిరక్షించే లక్ష్యంతో తిరుమల ట్రాఫిక్ పోలీసులు టాక్సీ డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శ్రీ అంకమ్మ దేవి కొలుపులో బొప్పన తిలక్ బాబు

**వరదయ్యపాలెం, జూలై 5, ప్రభాతవార్త**



గ్రామదేవతగా భక్తుల ఆరాధనలను అందుకుంటున్న శ్రీ అంకమ్మ దేవి అమ్మవారి కొలుపు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, వేదమంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు. వరదయ్యపాలెం మాజీ సర్పంచ్ బొప్పన తిలక్ బాబు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సమృద్ధి కలగాలని, పంటలు సమృద్ధిగా పండాలని, యువతకు మంచి భవిష్యత్తు కలగాలని, గ్రామంలో ఐకమత్యం నెలకొనాలని ఆయన హృదయపూర్వకంగా ప్రార్థించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి హారతులు ఇచ్చారు. భక్తుల జై అంకమ్మ తల్లి నినాదాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. అమ్మవారి కరుణా కటాక్షాలు ప్రతి ఇంటిపై ప్రసరించి, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఐశ్వర్యాలు, ఆరోగ్యం, శాంతి చేకూరాలని ఆయన కోరారు.

## వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ



వాకాడు, జూలై 5 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వాకాడు పంచాయతీ పరిధిలోని మల్లెపూల సెంటర్లో నివసిస్తున్న వృద్ధ మహిళలకు, ఒంటరి మహిళలకు ఎం.వి. రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీల మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మిలు చీరలు పంపిణీ చేశారు. అదే విధంగా గ్రామ ప్రజలకు ఈ వేసవి కాలంలో వచ్చే అమ్మవారు చికెన్ ఫాక్స్ సోకకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా హోమియో మందులను పంపిణీ చేశారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీలా మోహన్ కృష్ణ మాట్లాడుతూ తమ సంస్థ నిరుపేద వర్గాల వారికి అండగా ఉంటూ వారి యొక్క అవసరాలను గుర్తించి వారికి తమ వంతు సహకారం అందిస్తున్నామని అదే విధంగా వాకాడు మల్లెపూల సెంటర్లో నివసిస్తున్న వృద్ధ మహిళలకు తమ వంతు సహకారం అందించామని లీలా మోహన్ కృష్ణ, విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## త్వరితగతిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేయండి



వెంకటగిరి, జూలై 5 ప్రభాతవార్త: త్వరితగతిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్నిపూర్తి చేయాలని తహసీల్దారు మరియు సహాయ ఓటరు నమోదు అధికారి పి.శిరీష బిఎల్ఓలను కోరారు. మండలంలోని పాలకొండ సత్రం, సోమసానిగుంట ఎస్ఐఆర్ కార్యక్రమంను పరివేక్షించారు. ఇంటింటికి ఫామ్స్ ఇచ్చి వివ రాలు సేకరించాలని తెలిపారు. త్వరగా సర్ కార్యక్ర మాన్ని పూర్తి చేయాలని తెలిపారు. సమయం దగ్గర పడుతున్నం దున అందరూ దరఖాస్తులు పూర్తి చేయించాలని తెలిపారు. ఇచ్చిన ఫామ్స్ ను భర్తీ చేసి తీసుకోవాలని సూచించారు. తొలిసారి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. బిఎల్వోలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆర్ఐ రాజేష్ సిబ్బంది ఉన్నారు.

## వేగవంతంగా భూముల రీసర్వే



తడ, జూలై 5 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో భూముల రీసర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది గత పాత రెవెన్యూ రికార్డులు పరిశీలిస్తూ ప్రతి సర్వే నెంబర్ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ప్రస్తుతం భూమి ఎవరిసాగులో వున్నవాలను పరిశీలించి భూమి యజమాని వద్ద ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు, వన్ బి అడంగల్ మొదలగు పత్రాలు పరిశీలించి పారదర్శకంగా తడ మండలంలో భూముల రీ సర్వే జరుగుతుంది. ఇప్పటికే మండల పరిధిలో పలు గ్రామాలు భూముల రీసర్వే పూర్తికాగా కొద్ది రోజుల క్రితం వెండ్లూరుపాడు గ్రామంలో భూముల రీసర్వే కార్యక్రమాన్ని తడ తహసీల్దార్ రవికుమార్ లాంఛనంగా ప్రారంభించారు. గ్రామ రెవెన్యూ అధికారి చలపతి, సర్వేర్లు బాలాజీ, రాము, క్షేత్రస్థాయిలో గ్రామ పరిధిలోని ప్రతి సర్వే నెంబర్ గల భూమిని పరిశీలిస్తూ భూయజమాని వద్దఉన్న పత్రాలను సేకరిస్తూ పారదర్శకంగా భూముల రీసర్వే నిర్వహిస్తున్నారు. రీ సర్వే వివరాలు తెలియజేయడం జరుగుతుందని అభ్యంతరాలు ఏవైనా ఉంటే మరల రెవిన్యూ శాఖ దృష్టికి తీసుకొస్తే సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు.

## ఇది ముమ్మాటికి పర్యవేక్షణ లోపమే!

### -ఐసిడిఎస్ అధికారులపై బాధితుల ఆరోపణ

చిట్వేలి, జులై 5 ప్రభాతవార్త: ప్రాజెక్టు పరిధిలో విద్యతో పాటు, పౌష్టిక ఆహారం సజావుపై దృష్టి సారించి ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించవలసిన అధికారుల పర్యవేక్షణ ముమ్మాటికి లోపించడం వల్లే చిట్వేలి ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు లోపాలు తలెత్తుతున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రాజెక్టు కేంద్రం నుంచి జూలై 2న అంగన్వాడి సెంటర్లకు పాలు సరఫరా అవ్వడం, అదే రోజున సంబంధిత బాధితులకు పంపిణీ చేయడం చక చకా జరిగిపోయింది. కాగా ఒక్కరోజు వ్యవధిలోనే జూలై 3న ఆ పాలను ఉపయోగించడానికి ప్రయత్నించగా పెరుగుగా మారి దుర్వాసన ఉండటంతో బాధితులు పత్రికా ముఖంగా ఇబ్బందిని తెలుపుతూ ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విషయంపై ప్రభాతవార్తలో ఆదివారం "అంగన్వాడీ సెంటర్లలో చెడిపోయిన పాలు సరఫరా" అను శీర్షికతో కథనం వెలువడింది. సమస్యను పరిశీలించి ఇబ్బందిని అధిగమించవలసిన అధికారులు మా వైపున ఎలాంటి తప్పిదం లేదు అనడం, గుడ్లు పాలు సరఫరా చేసే ఏజెన్సీదే ఆ బాధ్యత అని తెలపడం విమర్శనాత్మకంగా మారింది. ఇబ్బందిని తెలిపితే సిబ్బందిపై చిందులు వేసే ఆ అధికారి, పాత్రికేయులు పని కట్టుకుని వార్తలు రాస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రతి గ్రామ ఐసిడిఎస్ సిబ్బందిని ప్రత్యేకంగా కలిసి జరుగుతున్న లోపాలను గుర్తించి సవరించకపోతే ప్రాజెక్టుకు అభాసుపాలు తప్పవని పలువురు ఆరోపిస్తున్నారు.

## నీటి తొట్టలు నిర్మించారు... నీరు నింపడం మరిచారు!

### -నీటికై అర్రులు సాచుతున్న పశువులు



తొట్టంబేడు, జూలై 5 ప్రభాతవార్త: పశువుల దాహార్తిని తీర్చటానికి ప్రభుత్వం ప్రభుత్వం లక్షలు వెచ్చించి నీటి తొట్టలను నిర్మించారు. వేసవి కాలం పశువులు నీటికి ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ముందుజాగ్రత్తలుగా నిధులు కేటాయించారు. అయితే పర్యవేక్షణ లోపంతో నిరుపయోగంగా మారింది. పర్యవేక్షించాల్సిన పంచాయతీల సర్పంచ్లు, సచివాలయ సిబ్బది పట్టించుకోవటం లేదు. చెరువుల్లో వేసవి కాలం కావటంతో నీరు ఎండిపోయింది. దాంతో పశువుల పరిస్థితి ఆందోళన కరంగా మారింది. తొట్టంబేడు మండలం పూడి గ్రామ పంచాయతీ పరిధిలో పశువుల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన నీటి తొట్టెలు ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పశువులు, మేకలు సులభంగా నీరు తాగేందుకు వీలుగా సిమెంట్ తొట్టెలను నిర్మించారు. అయితే పనులు నాసిరకంగా జరగటంతో కొన్ని తొట్టెలకు పగుళ్ల రావడంతో ధ్వంస మయ్యాయి. మిగిలిన తొట్టెల్లో ఒక్క చుక్క నీరు కూడా లేకపోవడంతో అవి అలంకారంగా మారాయి. నిర్వహణ లేకపోవడంతో తొట్టెల చుట్టూ గడ్డి, ముళ్లు పెరిగి అపరిశుభ్రంగా ఉన్నాయి. ఈ ఏడాది వేసవి తీవ్రత కారణంగా గ్రామంలోని చెరువులు, కుంటలు, కాలువలు పూర్తిగా ఎండిపోయాయి. ఫలితంగా పొలాల్లో మేతకు వెళ్ళిన పశువులు, గొర్రెలు, మేకలు తీవ్ర దాహంతో అలమటిస్తున్నాయి. ఈ తొట్టెల నిర్వహణ, నీటి సరఫరా బాధ్యత పూర్తిగా గ్రామ పంచాయతీపై ఉంది. అయితే పంచాయతీ అధికారులు, సిబ్బంది ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు.

## పోలేరమ్మకు ప్రత్యేక పూజలు



తొట్టంబేడు, జూలై 5 ప్రభాతవార్త: తొట్టంబేడు మండలం శివనాదపాలెం పంచాయతీ నెల్లిమాను కండ్రిగలో మహా కుంభాభిషేకం ఆదివారం ఘన ంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పోలేరమ్మ అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రార్థించారు.కుంభాభిషేక కార్యక్రమంలో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కలశాలకు అభిషేకాలు జరిపారు. అనంతరం అమ్మవారికి మహా హారతి ఇచ్చారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కుంభాభిషేకం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు కోగేల సుబ్రమణ్యం, రాజప్రకాష్, గంగాధరం, గిరి, వెంకీ, శివ, సురేష్, నరేష్, శేషాద్రి, పవన్, నాగేంద్ర, మునిశేఖర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 9న సామూహిక అక్షరాభ్యాసం

శ్రీకాళహస్తి,జూలై 5 ప్రభాతవార్త: ఒక నాడు శ్రీకాళహస్తీశ్వరాలయంలో చిన్నారుల అక్షరాభ్యాసం ఎంతో వైభవంగా పట్టణంలోని పాఠశాలల విద్యార్థులను విద్యాశాఖ ద్వారా నిర్వహించే వారు.ఇదో ప్రత్యేకాకర్షణగా ఉండేది. అధికారుల మధ్య సమన్వయంతో నిర్వహించే కార్యక్రమాల్లో వేలాది మంది చిన్నారులు హాజరయ్యే వారు. అయితే నేడు ఈ చొరవ కొరవడింది.శ్రీకాళహస్తీశ్వరాలయం ఏదో దేవాదాయశాఖ వత్తిడి భరించలేక అన్నట్లు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు. గతంలో అక్షరాభ్యాసంలో పాల్గొనే చిన్నారులకు పలకా బలపంతో పాటు అక్షింతలు స్వామి అమ్మవార్ల ప్రసాదాలను అందించే వారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిశీలిస్తే దేవస్థానం 'సామూహిక అక్షరాభ్యాసాన్ని' భారంగా నిర్వహిస్తున్నారు. దీనిని గురించి పాలకులు కానీ పాలకమండలి కానీ పట్టించుకోవటం లేదు. సామూహిక అక్షరాభ్యాసాన్ని పది రోజుల ముందు నుంచి ప్రచారం నిర్వహించే వారు. పాఠశాలలకు విద్యాశాఖ ద్వారా సమాచారం అందించే వారు. ఆలయానికి కోట్లు ఆదాయం వచ్చే కొద్ది అధికారుల తీరు మారుతుంది.సామాజిక కార్యక్రమాలను మొక్కుబడిగా మార్చారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 9న సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించనున్నట్లు ధర్మకర్తల మండలికి శనివారం సర్క్యులర్ పంపారు.అయితే మీడియాకు మాత్రం సమాచారం ఇవ్వలేదు. అతిధులు వచ్చినా,విఐపిలు రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకున్నా మీడియాకు ఫోటోలు నిషిద్ధం.కానీ రాజకీయ పార్టీల నాయకులు మాత్రం విఐపిల రాహుకేతుదోష నివారణ పూజుజరుపుకునేటప్పుడు ఫోటోలు తీసుకోవచ్చు. ఆలయంలో జరిగే అంశాలు మీడియాకు తెలియకూడదు మిగిలిన సమాజానికి తెలియవచ్చుననే తీరుకు దేవస్థానం అధికారుల తీరు మారింది.ఈ అంశానికి సంబందించి పాలకులు కానీ ధర్మకర్తల మండలి కానీ పట్టించుకోదు. సామూహిక అక్షరాభ్యాసాన్ని ఈ నెల 9న నిర్వహించుటకు సుమూహూర్తంగా నిర్ణయించారు. ఉదయం 8గంటలకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్దఏర్పాటు చేసారు.ముందుగా సమాచారం ఇవ్వని అధికారులు తరువాత విస్తృత ప్రచారం ఇవ్వాలని కోరటం గమనిస్తే ఆలయాధికారుల తీరు అర్థమౌతుంది.

## ఊపిరితిత్తుల వ్యాధులపై సమర శంఖం

### -తిరుపతి వేదికగా వైద్య విజ్ఞాన సమ్మేళనం




తిరుపతి హెల్త్, జూలై 5 ప్రభాతవార్త : పెరుగుతున్న కాలుష్యం, అధిక జనాభా, కిక్కిరిసిన జీవన పరిస్థితులు, ముంచుకొస్తున్న కొత్త రకం వైరల్ ఇన్ఫెక్షన్ల కారణంగా ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా మన దేశంలో ఊపిరితిత్తుల వ్యాధులు చాపకింద నీరులా విస్తరిస్తున్నాయి. ఒకప్పుడు ప్రాణాంతక వ్యాధుల జాబితాలో గుండె జబ్బులు అగ్రస్థానంలో ఉండగా, ఇప్పుడు ఆ స్థానాన్ని నిమోనియా, క్షయ (టీబీ), ఊపిరితిత్తుల క్యాన్సర్, ఆస్తమా, సీఓపీడీ వంటి శ్వాసకోశ వ్యాధులు ఆక్రమించాయి. మరణాలకు, వైకల్యానికి ఇవే ప్రధాన కారణాలుగా మారుతుండటం ఆందోళన కలిగించే అంశం. ప్రస్తుతం క్షయ, ఆస్తమా, సీఓపీడీ వ్యాధులకు సంబంధించి భారతదేశం ప్రపంచ రాజధానిగా మారిపోయింది. ఈ తీవ్ర పరిణామాల నేపథ్యంలో వైద్యుల్లో, పల్మనాలజిస్టుల్లో అత్యాధునిక చికిత్సా విధానాలపై అవగాహన పెంచే బృహత్తర లక్ష్యంతో పుపుస మరియు క్రిటికల్ కేర్ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతి వేదికగా రీజినల్ పల్మో అప్డేట్ - 2026 పేరుతో ఒక విశిష్టమైన ఒక రోజు వైద్య సదస్సును అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. సాధారణంగా జాతీయ స్థాయి, ప్రధాన సైంటిఫిక్ వైద్య సదస్సులు కేవలం మెట్రోపాలిటన్ నగరాలకే పరిమితం అవుతుంటాయి. దీనివల్ల గ్రామీణ, ద్వితీయ శ్రేణి నగరాల్లోని వైద్యులకు కొత్త వైద్య పరిజ్ఞానం త్వరగా అందదు. ఈ అంతరాన్ని చెరిపేసి, అధునాతన వైద్య విజ్ఞానాన్ని స్థానిక వైద్యులకు చేరువ చేయాలనే ఉద్దేశంతోనే దక్షిణ ఆంధ్రప్రదేశ్కు ప్రాంతీయ కేంద్రమైన ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ఈ సదస్సును ఏర్పాటు చేసినట్లు ప్రోగ్రామ్ డైరెక్టర్ వి. నాగార్జున మాటూరు స్పష్టం చేశారు. ఈ నాలెడ్జ్ షేరింగ్ కార్యక్రమంలో భాగస్వాముల య్యేందుకు హైదరాబాద్తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు నిపుణులు తిరుపతికి తరలివచ్చారు. వైద్య రంగంలో, ముఖ్యంగా పల్మనరీ మరియు క్రిటికల్ కేర్ మెడిసిన్లో ప్రతి ఏడాదీ కొత్త మందులు, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తున్నాయి. రోగులకు మెరుగైన వైద్యం అందించాలంటే స్థానిక వైద్యులు ఈ ఆధునిక ఆవిష్కరణల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండటం అత్యంత ఆవశ్యకం. మరోవైపు క్రిటికల్ కేర్ మెడిసిన్ విభాగం వెంకటరమణ కోలా, రవిశంకర్ నేతృత్వంలో 200 క్రిటికల్ కేర్ పడకలతో ఈ ప్రాంతంలోనే అతిపెద్ద ఐసీయూలలో ఒకదానిని నిర్వహిస్తోంది. అత్యాధునిక వెంటిలేటర్లు, అడ్వాన్స్డ్ మానిటరింగ్ సిస్టమ్స్, ఎక్మో యంత్రాలతో కూడిన ఈ విభాగం అత్యంత విషమ స్థితిలో ఉన్న రోగులను కాపాడేందుకు సర్వసన్నద్ధంగా ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న అత్యవసర రోగులను నిరంతరాయంగా తరలించేందుకు ఎయిర్ అంబులెన్స్ సౌకర్యాలను సైతం వినియోగిస్తున్నారు. తిరుపతి, కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల నుంచి 500 మందికి పైగా వైద్య నిపుణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న ఈ సదస్సు, వైద్య విజ్ఞాన వ్యాప్తి అనే తన ప్రధాన లక్ష్యాన్ని నూటికి నూరు శాతం నెరవేర్చింది. తిరుపతిలో జరిగిన ఈ సదస్సుకు సీనియర్ పల్మనాలజిస్టులు ఎస్. సుబ్బారావు, గౌరినాథ్ కె, జి. అరుణ, జి. సుబ్బారావు, కె. ప్రసన్న పూర్ణ, కె. కల్యాణి, హరిప్రసాద్, మరియు ప్రాంతీయ ఫిజీషియన్లు ఎ.ఆర్. రెడ్డి, బి. మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్లో క్లీన్ అండ్ గ్రీన్



వాకాడు, జూలై 5 ప్రభాతవార్త: మండలంలోని బాలిరెడ్డి పాలెం గ్రామంలోని టిడిపి సీనియర్ నాయకుడు దువ్వూరు రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆస్పత్రి ఆవరణంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు, ఆస్పత్రి ఆవరణంలో చెత్త చెదారం జంగిల్స్ ను శుభ్రపరిచారు.

## మా నాయకుడిని దూషిస్తే పాడి కట్టేస్తాం: ఎమ్మెల్యే శ్రీధర్



రైల్వేకోడూరు అర్బన్, జూలై 5 ప్రభాతవార్త: జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని, అలాగే సనాతన ధర్మం, హిందూ దేవతలను అవమానించే వ్యాఖ్యలు చేసిన వారిని నిరసిస్తూ రైల్వే కోడూరులోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసేన నాయకులు, కార్యకర్తలు వినూత్న రీతిలో చేపట్టిన ఆందోళనలో రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రశ్న రావణ్ (జోసెఫ్), జడ శ్రావణ్, జస్ట్ ఆస్కింగ్ ప్రకాష్ రాజ్లకు ప్రతీకాత్మకంగా హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహిస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. పాడె ఏర్పాటు చేసి, ప్రతీకాత్మకంగా దహనక్రియలు నిర్వహించారు. ఎమ్మెల్యే ,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర స్వయంగా పాడె మోసి తలకొరివి పెట్టి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో విమర్శలు చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నప్పటికీ వ్యక్తుల మనోభావాలను, కోట్లాది మంది విశ్వసించే సనాతన ధర్మాన్ని, హిందూ దేవతలను కించపరిచే వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో తిలీది చైర్పర్సన్ శ్రీమతి పగడాల వరలక్ష్మి , సీనియర్ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్వీయూలో ఎస్ఎఫ్ఐ నిరసన ప్రదర్శన



తిరుపతి విద్య, జూలై 5 ప్రభాతవార్త: ప్రముఖ యూట్యూబర్, సామాజిక కార్యకర్త ప్రశ్న రావణ్పై కూటమి ప్రభుత్వం నమోదు చేసిన రాజద్రోహం కేసును వెంటనే ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వేదికగా ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షురాలు పవిత్ర, కార్యదర్శి అక్బర్, ఉపాధ్యక్షులు అశోక్, వినోద్, అనిత మాట్లాడుతూ, ప్రశ్నించడానికే పార్టీ పెట్టాను అన్న పవన్ కళ్యాణ్, నేడు అధికారంలోకి వచ్చాక ప్రశ్నించే గొంతులపై అణచివేతకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వర్సిటీల కోకన్వీనర్ వెంకటలక్ష్మి, నాయకులు రెడ్డి కుమార్ పాల్గొన్నారు.

## కృషి పౌల్ట్రీ ఫామ్ను ప్రారంభించిన చంద్రబాబు





శాంతిపురం, జూలై 5 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం మండల కేంద్రమైన శాంతిపురం సమీపంలో నందిగం కుటుంబం చే నూతనంగా నిర్మించబడ్డ కృషి పౌల్ట్రీ ఫార్మ్ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కృషి పౌల్ట్రీ ప్రొప్రైటర్ నందిగం హరిప్రసాద్, సిఎంతో మాట్లాడారు. పర్యావరణ నియంత్ర ఆధునిక కోళ్ల పెంపకాన్ని సంబంధించి ఎన్విరాన్ మెంటల్ కంట్రోల్ పౌల్ట్రీషెడ్ని పూర్తిగా సీఎం పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి పౌల్ట్రీ అధినేత హరిప్రసాద్ తో మాట్లాడుతూ ఉష్ణోగ్రత, తేమ, గాలి, వెలుతురు అన్నింటిని సాంకేతిక ద్వారా నియంత్రించి కోళ్లకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించామని హరిప్రసాద్ ముఖ్యమంత్రికి వివరించారు. దీనివల్ల గుడ్లు, మాంసం ఉత్పత్తి పెరగడంతో పాటు కోళ్లు చనిపోవడం తగ్గుతుందని తెలిపారు. ఈపౌల్ట్రీ ఫారంలో అన్ని కాలాలను రైతులు స్థిరమైన ఉత్పత్తులు అందించగలరని తెలిపారు. అంతకుమునుపు నందిగం కుటుంబానికి చెందిన నూతన వధూవరులు వివేకవర్ధిని అజయ్ నవీన్ చౌదరిని ముఖ్యమంత్రి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు,ఆర్టీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, టిడిపి మండల అధ్యక్షులు ఉదయ్ కుమార్, రాధాకృష్ణ నాయుడు, వెంకటాద్రి నాయుడు, దేవరాజులు నాయుడు,పురుషోత్తం నాయుడు ,మాజీ ఎమ్మెల్యే దివంగత నేత రంగస్వామి నాయుడు సతీమణి హేమావతమ్మ పాల్గొన్నారు.

# పుత్తూరు సబ్ డివిజన్లో...మెగా గంజాయి టెస్టింగ్ డ్రైవ్




పుత్తూరు రూరల్, జూలై 5 ప్రభాతవార్త: రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా గంజాయి, ఇతర మాధక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడం, సమాజాన్ని మత్తు రహితంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా అన్ని సబ్ డివిజన్లలో మెగా గంజాయి టెస్టింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం పుత్తూరు సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ఎస్ కళాశాల మైదానం, పుత్తూరులో ప్రత్యేక గంజాయిటెస్టింగ్ డ్రైవ్ నిర్వహించారు. పుత్తూరు సబ్ డివిజన్లోని అన్ని పోలీస్స్టేషన్ల సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది అనుమానిత గంజాయి వినియోగదారులకు బయో చెక్ కిట్లతో గంజాయి పరీక్షలు నిర్వహించి, నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేశారు. పరీక్షల్లో గంజాయి వినియోగించినట్లు గుర్తించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ మాధక ద్రవ్యాలు వ్యక్తి జీవితాన్నే కాకుండా కుటుంబ వ్యవస్థను కూడా తీవ్రంగా దెబ్బతీస్తాయని తెలిపారు. ముఖ్యంగా యువత తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.తిరుపతి జిల్లా పోలీసు శాఖ డ్రగ్స్ ఫ్రీ తిరుపతి జిల్లా లక్ష్యంతో గంజాయి, ఇతర మాధక ద్రవ్యాల నిర్మూలనకు నిరంతరం కట్టుబడి పని చేస్తోం దని తెలిపారు. గంజాయివినియోగం, అక్రమ రవాణా, విక్రయాలు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే 1972(ఈగల్), 112 నంబర్లకు సమాచారం అందించి పోలీసు శాఖకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాల నిర్మూలన అనేది కేవలం పోలీసుశాఖ బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాల్సిన సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే మత్తు రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పుత్తూరు రూరల్ సర్కిల్ సీఐ రవీంద్ర, పుత్తూరు అర్బన్ ఎస్ఐ నాగేంద్రబాబు, వడమాలపేట ఎస్ఐ హరీష్, నాగలాపురం ఎస్ఐ సునీల్, సంబంధిత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీమాన్ శరభయ్య యాదవ్ యువశక్తి ఆధ్వర్యంలో

## ఆర్ఆర్ యాదవ్ భారీ ర్యాలీ

### - తిరుమలలో శరభయ్య యాదవ్ విగ్రహం పెట్టాలి- ర్యాలీలో పాల్గొన్న సినీ హీరో నిఖిల్




తిరుపతి హెల్త్, జూలై 5 ప్రభాత వార్త: తిరుపతి నగరంలో ఆదివారం శరభయ్య యాదవ్ యువశక్తి సమా వేశం భారీ ఎత్తున ప్రారంభమైంది. యాదవ సంఘం ప్రముఖ నాయ కులు ఆర్ఆర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి యాదవ యువత నుంచి విశేష స్పందన లభించిందని, ఈ సమావేశం సందర్భంగా సుమారు 1000 మంది యాదవ యువకులతో కలిసి నగరంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించి యాదవుల శక్తి చాటారు. ఈ భారీ బైక్ ర్యాలీలో ప్రముఖ టాలీవుడ్ సినీ హీరో ని ఖిల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతూ ఆయన స్వయంగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, యువశక్తి సభ్యులు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు ఆర్ఆర్ యాదవ్ మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలలో శరభయ్య మఠాన్ని పునరుద్ధరించి, ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ యువశక్తి సమావేశంలో యాదవ సంఘం పెద్దలు,ముఖ్య నాయకులతో కలిసి సమగ్రంగా చర్చించామని, తమ సామాజికవర్గ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం దిశగా బలమైన ముందడుగులు వేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# కిలో మామిడికి...మద్దతు ధర ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం



కుప్పం, జూలై 5 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా దేశంలోనే ప్రముఖ తోతాపురి మామిడి ఉత్పత్తి జిల్లాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. జిల్లాలో సుమారు 51,736 హెక్టార్లలో తోతాపురి మామిడి సాగు జరుగుతుండగా, హెక్టారుకు సగటున 10 మెట్రిక్ టన్నుల దిగుబడి ఆధారంగా సుమారు 5.174 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేయబడింది. దక్షిణ భారత దేశంలో మామిడి గుజ్జు (పల్ప్) ఉత్పత్తి, ఎగుమతులకు చిత్తూరు జిల్లా కీలక కేంద్రంగా నిలుస్తోంది. ఈ రంగంపై జిల్లాలో సుమారు 35 వేల మంది రైతు కుటుంబాలు ప్రత్యక్షంగా ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి.జిల్లాలో అధికంగా సాగు చేస్తున్న తోతాపురి రకం మామిడి ప్రధానంగా పల్ప్ తయారీకి మాత్రమే అనుకూలంగా ఉంటుంది. తాజా పండ్ల మార్కెట్లో ఈ రకానికి పెద్దగా డిమాండ్ లేకపోవడంతో, పల్ప్ పరిశ్రమలే రైతులకు ప్రధాన కొనుగోలుదారులు. అయితే ప్రస్తుత సీజన్తో పాటు గత సంవత్సరం (2025) కూడా పల్ప్ పరిశ్రమలు కొనుగోళ్ళ భారీగా తగ్గించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చిత్తూరు నుంచి ఎగుమతి అయ్యే తోతాపురి మామిడి పల్ప్కు ఇరాన్ ప్రధాన దిగుమతి దేశంగా ఉండేది. ప్రస్తుతం పశ్చిమ ఆసియా ప్రాంతంలో కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా రెడ్ సీ మరియు హోర్ముజ్ జలసంధి మార్గాల ద్వారా సముద్ర రవాణా తీవ్రంగా దెబ్బతింది. దీంతో ఇరాన్ నుంచి వచ్చిన కొనుగోలు ఆర్డర్లు రద్దు కావడం లేదా నిరవధికంగా వాయిదా పడడం జరిగింది. గల్ఫ్, మధ్యధరా దేశాలకు రవాణా వ్యయం సుమారు 20 శాతం వరకు పెరగడంతో చిత్తూరు ఆధారిత ఎగుమతిదారులు ఇరాన్కు జరిగే ఎగుమతులు దాదాపు పూర్తిగా నిలిచిపోయినట్లు వెల్లడించారు. ఎగుమతులు నిలిచిపోవడంతో పల్ప్ పరిశ్రమలలో తయారైన ఉత్పత్తిని విక్రయించలేక మామిడి కొనుగోళ్లను తీవ్రంగా తగ్గించాయి. కొన్ని పరిశ్రమలు తాత్కాలికంగా కార్యకలాపాలను నిలిపి వేయడంతో రైతులకు ప్రత్యామ్నాయ కొనుగోలుదారులు లేకుండా పోయారు. 2025-26 సీజన్లో చిత్తూరు జిల్లాలో తోతాపురి మామిడి అధిక దిగుబడి నమోదైంది. ఎకరాకు సుమారు 4 నుండి 7 మెట్రిక్ టన్నుల దిగుబడి రావడంతో జిల్లాలో మొత్తం సుమారు 4.8 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లభించింది. ఒకవైపు అధిక ఉత్పత్తి, మరోవైపు డిమాండ్ తగ్గిపోవడం వల్ల ధరలు మరింత పతనమయ్యాయి. తోతాపురి మామిడికి నిల్వ సామర్థ్యం చాలా తక్కువ. ఈ రకం పండ్లు తాజా వినియోగానికి అనువుగా లేకపోవడంతో పల్ప్ పరిశ్రమలు కొనుగోలు చేయకపోతే రైతులు అత్యంత తక్కువ ధరలకు విక్రయించాల్సిన పరిస్థితి లేదా పూర్తిగా పంట నష్టపోయే పరిస్థితి ఏర్పడింది.దక్షిణ భారతదేశంలో నెలకొన్న ఈ మామిడి సంక్షోభానికి చిత్తూరు జిల్లా కేంద్ర బిందువుగా మారింది. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ఎగుమతి మార్కెట్లు దెబ్బతినడం, పల్ప్ పరిశ్రమలు కొనుగోళ్లు నిలిపివేయడం, కేంద్ర ప్రభుత్వం నుంచి ధరల పరిరక్షణ లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. ఈ పరిస్థితులన్నింటిని సమగ్రంగా పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, చిత్తూరు జిల్లా తోతాపురి మామిడి రైతుల జీవనోపాధిని పరిరక్షించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. తోతాపురి మామిడి పండ్లకు కిలోకు రూ.4 కనీస మద్దతు ధర ప్రకటించి రైతులకు అండగా నిలిచింది.